



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక







సంపుటి: 4 సంచిక: 65, పేజీలు - 08

బుధవారం, జులై 3, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## ములుగు జిల్లాకు కొత్త పేరు



- సమ్మక్క సారలమ్మ ములుగు జిల్లాగా నామకరణం
- ప్రజల అభిప్రాయం కోసం సర్క్యులర్ జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ప్రస్తుతం 33 జిల్లాలు ఉన్న విషయం తెలిసిందే. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ జిల్లాల సంఖ్య 10 ఉండగా.. ఆ తర్వాత అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త జిల్లాలు ఏర్పాటు చేసింది. భౌగోళిక పరిస్థితుల ఆధారంగా జిల్లాలను ఏర్పాటు చేశారు. అయితే కొన్ని జిల్లాలకు స్థానికంగా ఉన్న పట్టణాల పేర్లు పెట్టగా.. మరికొన్ని జిల్లాలకు వ్యక్తులు, చారిత్రిక నేపథ్యం ఆధారంగా పేర్లు పెట్టారు. కొమురం భీం పేరిట ఆసిఫాబాద్ జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం, యూదాద్రి భువనగిరి, రాజన్న సిరిసిల్ల ఇలా ప్రముఖ ఆలయాల పేరిట కూడా జిల్లాలను ఏర్పాటు చేశారు. కాగా, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఓ జిల్లా పేరు మార్చేందుకు సిద్ధమైంది. ములుగు జిల్లా పేరును 'సమ్మక్క సారలమ్మ ములుగు' జిల్లాగా మార్చేందుకు వేగంగా అడుగులు వేస్తున్నారు. ఈ మేరకు సర్కార్ నుంచి గెజిట్ నోటిఫికేషన్ జారీ అయ్యింది. పేరు మార్పునకు అభ్యంతరాలు, సూచనల స్వీకరణకు నేడు (జులై 3) ములుగు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రతిపాదనల మేరకు పబ్లిక్ నోటీసు జారీ చేసినట్లు పేర్కొన్నారు. పేరు మార్పుపై గ్రామసభల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో లిఖిత పూర్వకంగా తమ అభిప్రాయాలను తెలియజేయాలన్నారు. వాటిని పరిశీలించి ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది. కాగా, ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో సమ్మక్క-సారలమ్మ జాతర నిర్వహిస్తారు. తెలంగాణ కుంభమేళాగా పేరొందిన అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క-సారలమ్మ జాతర. రెండేళ్లకు ఓసారి నిర్వహించే ఈ జాతరకు తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భారీగా భక్తులు వస్తారు. అందుకే ఈ జిల్లాకు సమ్మక్క-సారలమ్మ ములుగు జిల్లాగా పేరు మార్చేందుకు అధికారులు సిద్ధమయ్యారు. జిల్లా ప్రజల అభిప్రాయలను స్వీకరించి.. అందుకు అనుగుణంగా పేరు మార్చనున్నారు. కాగా, జనగామ జిల్లా పేరు మార్చాలని కూడా గత కొంత కాలంగా డిమాండ్ వినిపిస్తున్నాయి. ఆ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

### అనేక వినతులు...

బీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాల పునర్విభజన ప్రక్రియ చేపట్టింది. కొన్ని జిల్లాలకు అక్కడి చారిత్రక నేపథ్యం ఆధారంగా పేర్లు పెట్టింది. సిరిసిల్లకు రాజన్న పేరు, భూపాలపల్లికి ప్రొఫెసర్ జయశంకర్ పేరు, ఆసిఫాబాద్‌కు కుమురంభీం పేర్లు పెట్టారు. 9 మండలాలతో ఏర్పాటు చేసిన ములుగు జిల్లాకు కూడా గిరిజన దేవతలు సమ్మక్క, సారలమ్మ పేరు పెట్టాలని అనేక వినతులు వచ్చాయి. అయినా నాడు ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో కాంగ్రెస్ సర్కార్‌కు మళ్లీ వినతులు వెల్లువెత్తుతున్నాయి.

### సీతక్క చొరవతో

జిల్లా మంత్రి సీతక్క చొరవతో జిల్లా పేరు మార్పునకు అడుగు పడింది. మంత్రి సూచనతో జిల్లా కలెక్టర్ దినకర్ మంగళవారం నోటిఫికేషన్ జారీ చేశారు. సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా పేరు మార్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 3వ తేదీ బుధవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించే గ్రామ సభలలో తెలపాలని, సూచనలు చేయాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. హిందీ, ఇంగ్రలిష్, తెలుగు మూడు భాషలలో వారి అభ్యంతరాలు తెలియజేయవచ్చని సూచించారు.

### ప్రభుత్వం దృష్టికి గ్రామాల తీర్మానం...

బుధవారం గ్రామాల్లో చేసే తీర్మానాలను కలెక్టర్ తర్వాత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారు. తర్వాత

6లో ▶

## విపక్షాలపై నిప్పులు చెరిగిన మోదీ

- నిరసనలతో అడ్డుకున్న ఇండియా కూటమి
- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ
- లోక్ సభలో బదులిచ్చిన ప్రధాని మోదీ
- కాంగ్రెస్ పార్టీని ప్రజలు మూడు సార్లు ఓడించినా బుద్ధి రాలేదని వెల్లడి
- పిల్ల చేష్టల దశ నుంచి బయటికి రావాలని కాంగ్రెస్ నేతలకు హితవు

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** లోక్ సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని నరేంద్ర మోదీ సమాధానమిచ్చారు. తన ప్రసంగంలో అత్యధిక భాగం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. గతంలో బొగ్గు విషయంలో అంతులేని అవినీతి జరిగేదని అన్నారు. 2014కి ముందు బొగ్గు కుంభకోణాలకు లెక్కే లేదని విమర్శించారు. ఇతర రంగాల్లోనూ స్కాములు చోటుచేసుకున్నాయని తెలిపారు. 2014కి

6లో ▶



## కాంగ్రెస్ పార్టీకి వింత లక్షణం

- అలా ఛీ అనిపించుకుంటది



**హైదరాబాద్ :** ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో మూడు రోజుల విరామం అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆత్మీయ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. మంగళవారం (జూలై 2) బీఆర్ఎస్ పార్టీకి చెందిన 21 జిల్లాల జెడ్పీ చైర్మన్ లతో మాజీ సీఎం కేసీఆర్ భేటీ అయ్యారు. జిల్లాలో రాజకీయ పరిస్థితులపై జెడ్పీ చైర్మన్ లతో కేసీఆర్ చర్చించారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఈసారి మళ్ళీ అధికారంలోకి వచ్చి మరో 15 ఏళ్ళు అధికారంలో ఉంటుందని కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఒక లక్షణం ఉందని, ఒకసారి అధికారంలోకి వస్తే పిచ్చి పిచ్చి పనులన్నీ చేసి ప్రజల చేత ఛీ అనిపించుకునేలా వాళ్ళు ప్రవర్తిస్తారని పేర్కొన్నారు. గతంలో ఎన్టీఆర్ పాలన తర్వాత మళ్ళీ అలాగే జరిగిందని ఆయన గుర్తు చేశారు. ప్రజా జీవితంలో ఒకసారి నిలిచిన తర్వాత

6లో ▶

## హాథ్రస్ ఆధ్యాత్మిక కార్యక్రమంలో విషాదం

- రతిభాన్పూర్‌లో శివారాధన కార్యక్రమం ఏర్పాటు
- పోలీసుల నుంచి తాత్కాలిక అనుమతి పొందిన బాబా
- సభలో ఊపిరాడక అసౌకర్యానికి గురైన భక్తులు
- తొక్కిసలాటలో 100 మందికి పైగా మృతి
- రూ.2 లక్షల పరిహారం ప్రకటించిన యోగి ఆదిత్యనాథ్
- హథ్రాస్ ఘటనపై రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ దిగ్భ్రాంతి



6లో ▶

## ధరల నియంత్రణపై ఫోకస్

- చంద్రబాబు కీలక నిర్ణయం - అధికారులకు ఆదేశాలు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు.. మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. పెరిగిన ధరలతో మధ్యతరగతి జీవి ఇబ్బందులు పడుతున్న వేళ వారికి ఊరట కలిగించేలా చంద్రబాబు ఆలోచనలు చేస్తున్నారు. మంగళవారం ఇసుక పాలసీ, రోడ్లు, నిత్యావసర వస్తువుల ధరలపై మంత్రులు, అధికారులతో సీఎం సమీక్షించారు.

6లో ▶



## టిక్కెట్ రేట్లు పెంచాలంటే కండిషన్స్ అప్లై

- చిత్ర పరిశ్రమకు సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచన
- సైబర్ నేరాలు, డ్రగ్స్ కట్టడిపై అవగాహన కల్పించాలని సూచన
- వీడియోలను థియేటర్‌లలో ప్రదర్శించాలన్న ముఖ్యమంత్రి
- సినిమాలోని స్టార్స్‌తో వీడియోను రూపొందించాలని సూచన

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రోజురోజుకూ వివాదాస్పదంగా మారుతున్న గంజాయి అమ్మకాలపై ఉక్కుపాదం మోపింది ప్రభుత్వం. రాజకీయంగా దుమారం చెలరేగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో తక్షణ చర్యలకు దిగింది. మాదక ద్రవ్యాలు, గంజాయి వినియోగం, అక్రమ రవాణాపై నిఘా పెట్టింది. ఇందులో భాగంగా- గంజాయి సాగు, అక్రమ రవాణా గురించి సమాచారం ఇచ్చిన వారికి క్యాష్ రివార్డును ప్రకటించింది. దీనిపై ప్రత్యేకంగా క్యాంపెయిన్‌ను ప్రారంభించబోతోంది.

6లో ▶



## పవన్ కల్యాణ్ చొరవతో వీడిన యువతి మిస్సింగ్ మిస్టరీ

- విజయవాడ అమ్మాయి మిస్సింగ్ మిస్టరీ వీడింది
- జమ్మూలో ప్రియుడితో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు
- పవన్ కళ్యాణ్ ఆదేశాలతో స్పెషల్ టీమ్ రంగంలోకి

**విజయవాడ (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రంగంలోకి దిగడంతో మిస్సింగ్ బాలిక ఆచూకీ దొరికింది. దాదాపు 9 నెలల తర్వాత ఆ అమ్మాయి ఎక్కడుందో విజయవాడ పోలీసులు కనిపెట్టారు. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంనకు చెందిన శివకుమారి కలిశారు. తన కుమార్తె కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు వెంటనే రంగంలోకి దిగిన పవన్ బాలిక మిస్సింగ్ కేసు వ్యవహారంలో సీఐకి ఫోన్ చేసి డిప్యూటీ సీఎం స్వయంగా మాట్లాడారు. వెంటనే పోలీసులు ఆమె కోసం స్పెషల్ టీమ్

6లో ▶



## 213 మంది ఖైదీలకు తెలంగాణ ప్రభుత్వం క్షమాభిక్ష



- ఒక్కొక్కరు రూ.50 వేల పూచీకత్తును సమర్పించాలని ఉత్తర్వులు
- విడుదలైన వారు ప్రతి మూడు నెలలకోసారి జిల్లా ప్రొబేషన్ అధికారి ఎదుట హాజరు కావాలని ఆదేశం
- విడుదలవుతున్న వారిలో 205 మంది జీవిత ఖైదు అనుభవిస్తున్నవారే

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం 213 మంది ఖైదీలకు క్షమాభిక్ష పెట్టింది. దీర్ఘకాలంగా జైళ్లలో మగ్గుతున్న తమ కుటుంబ సభ్యులను విడుదల చేయాలని ఖైదీల కుటుంబ సభ్యులు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజా పాలనలో దరఖాస్తులు అందజేశారు. వారి అభ్యర్థనపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాలను అనుసరించి ఖైదీల ముందస్తు విడుదలకు ఉన్న అవకాశాలను

6లో ▶

## చంద్రబాబుతో భేటీకి డేట్, ప్లేస్ ఫిక్స్

- ఆ రోజే ఇద్దరి తొలి సమావేశం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఏపీ - తెలంగాణ మధ్య గత పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు ఇరు రాష్ట్రాల

6లో ▶



## రైతు భరోసా కోసం కేబినెట్ సబ్ కమిటీ

- పకడ్బందీగా అమలు చేసేలా నిర్ణయం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి సర్కార్ ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఇప్పటికే పలు పథకాలను అమలు చేసిన ప్రభుత్వం మరికొన్ని హామీలను అమలు చేసేందుకు కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలోనే రైతులకు సంబంధించిన హామీల్లో ఒకటైన రుణమాఫీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. కాగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రైతు భరోసాను త్వరలోనే అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అయితే ఈ పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రేవంత్

6లో ▶

## ఏపీలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

- 12 జిల్లాలకు కొత్త కలెక్టర్లు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీ జరిగింది. ఏపీ ప్రభుత్వం మంగళవారం సాయంత్రం పలు జిల్లాల కలెక్టర్లను మార్చింది. ప్రభుత్వ యంత్రాంగం మీద పట్టు సాధించేలా అడుగులు వేస్తున్న చంద్రబాబు ప్రభుత్వం.. ఇప్పటికే పలుసార్లు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను బదిలీ చేశారు. తాజాగా 12 జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఏపీ

6లో ▶



ప్రజాప్రశ్న


# ఏడు మండలాలపైనే మొదట చర్చించాలి

## - చంద్రబాబు, రేవంత్ భేటీపై బీఆర్ఎస్ డిమాండ్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలుగు రాష్ట్రాల మధ్య విభజన సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రుల భేటీ ఆరో తేదీన హైదరాబాద్ జరిగే అవకాశం ఉంది. ఈ మేరకు ఇప్పటికే ఏపీ సీఎం చంద్రబాబునాయుడు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. తెలంగాణ సీఎం కూడా ఈ భేటీకి అంగీకరించి అధికారికంగా ఆహ్వానం పంపే అవకాశం ఉంది. ఆరో తేదీన ఇరువురి భేటీ ఖాయం కావడంతో ఏ ఏ అంశాలపై చర్చిస్తారన్న దానిపై ఆసక్తి ప్రారంభమయింది. బీఆర్ఎస్ పార్టీ.. ఏపీలో కలిపిన ఏడు మండలాల ను మళ్లీ తెలంగాణలో కలిపేలా మొదటి అంశాన్ని ప్రయారిటీగా తీసుకుని చర్చించాలని డిమాండ్ చేసింది. రాష్ట్ర విభజన సమయంలో లోయర్ సీలేరు పవర్ ప్రాజెక్ట్‌ను ఏపీలో కలిపారని హరీష్ రావు తెలిపారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఏడు మండలాలను ఏపీకి అప్పగించారన్నారు. దీనిపై రేవంత్ రెడ్డి చొరవ చూపాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. ఏడు మండలాలను తిరిగి తెలంగాణకు రప్పించడానికి ప్రయత్నం చేయాలన్నారు. దీన్నే మొదటి ఎజెండాగా పెట్టాలన్నారు. ఏడు మండలాలు ఇచ్చిన తర్వాతనే మిగిలిన అంశాలపై ముందుకు వెళ్లాలని హరీష్ రావు అన్నారు. చంద్రబాబు అత్యంత శక్తి వంతుడని బీజేపీ, కేంద్ర ప్రభుత్వం ఆయన చేతిలోనే ఉన్నాయని హరీష్ రావు పేర్కొన్నారు. నిజానికి ఏడు మండలాల సమస్య రెండు రాష్ట్రాల మధ్య లేదు. కానీ భద్రాచలం సమీపంలో ఉన్న ఐదు గ్రామాలు పిచ్చుకలపాడు, పురుషోత్తమ పట్నం, ఎటపాక, గుండాల, కన్నాయిగూడెంలను తిరిగి తెలంగాణలో కలపాలన్న డిమాండ్ ఉంది. ఏపీలో ఏడు మండలాలు కలపాల్సి వచ్చినప్పుడు భద్రాచలం ఆలయ ప్రాంతాన్ని తెలంగాణకు వదిలేసి, మిగతా మండలం మొత్తం ఆంధ్రాకు కేటాయిద్దాం అని చట్టం చేశారు. ఇక్కడ ఒక సాంకేతిక సమస్య ఏమంటే భద్రాచలం పట్టణం మొత్తం అనంటే, కేవలం భద్రాచల పట్టణం మాత్రమేనన్న సాంకేతిక పదజాలంలో తెలంగాణకు భద్రాచలం మాత్రమే ఇచ్చి, భద్రాచలంలోని పంచాయతీలు ముఖ్యంగా, తెలంగాణ ప్రాంతంలో ఉన్న ఎటపాక, పిచ్చుకలపాడు, కన్నాయిగూడెం, భద్రాచలం నెత్తిన ఉన్న పురుషోత్తపట్నం, దానికి ఆనుకొని ఉన్న గుండాల గ్రామాలను ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రానికి కేటాయించారు. ఈ ఐదు పంచాయతీలు భద్రాచలం పట్టణంలో అంతర్భాగం. గోదావరికి భారీ వరద వస్తే భద్రాచలం పట్టణానికి వరద ముప్పు ఉంటుంది. ఆ ఐదు గ్రామాలను తెలంగాణకు కేటాయిస్తే ఆయా ఊర్ల నుంచి కరకట్ట నిర్మించి గోదావరి వరదల నుంచి భద్రాచలం పట్టణానికి శాశ్వతంగా రక్షణ కల్పించాలని ప్రభుత్వం భావిస్తున్నది. అందుకే ఈ ఐదు గ్రామాలను తెలంగాణలో కలిపేలా ఏపీ ప్రభుత్వంతో మాట్లాడుతామని కాంగ్రెస్ పార్టీ చెబుతోంది. మేనిఫెస్టోలోనూ పెట్టింది. అయితే బీఆర్ఎస్ మాత్రం.. ఏడు మండలాలను వెనక్కి తీసుకోనేలా చర్చించాలి.. అదే పెద్ద విభజన సమస్య అని అంటోంది.

# విజయవాడలో వైఎస్ 75వ జయంతి కార్యక్రమం

## - రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలకు షర్మిల ఆహ్వానం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ షర్మిల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలతో సమావేశం అయ్యారు. జూలై ఎనిమిదో తేదీన వైఎస్ 75వ జయంతిని ఘనంగా నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు విజయవాడలో భారీ ఏర్పాట్లు చేసుకుటున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల్ని ఆహ్వానిస్తున్నారు. రాహుల్ గాంధీ కూడా వచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎంలను కూడా షర్మిల ఆహ్వానించారు.





### - వైఎస్‌తో అనుబంధం ఉన్న వారందరికీ పిలుపు

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో వైఎస్ రాజశేఖర్ రెడ్డితో ప్రత్యేక అనుబంధం ఉన్న వారినందర్నీ ఆహ్వానిస్తున్నారు. తెలంగాణలో షర్మిల సొంత పార్టీ పెట్టుకున్న సమయంలో కూడా వైఎస్ జయంతిని భారీగా నిర్వహించారు. కానీ అతి తక్కువ మంది మాత్రమే హాజరయ్యారు. అప్పట్లో షర్మిల వేరే పార్టీ పెట్టుకోవడమే దీనికి కారణం. ఈ సారి పెద్ద ఎత్తున తెలంగాణలోని వైఎస్ ఆత్మీయులు విజయవాడలో జరగబోయే వైఎస్ జయంతి వేడుకల్లో పాల్గొనే అవకాశం ఉంది. రేవంత్ రెడ్డి పాల్గొంటారా లేదా అన్నదానిపై అధికారిక ప్రకటన త్వరలో వచ్చే అవకాశం ఉంది. తెలంగాణ నేతలతో వైఎస్ కు ప్రత్యేక అనుబంధముంది. భట్టి విక్రమార్క ఇప్పటికీ వైఎస్ ఫోటోను తన ఇంట్లో ఉంచుకుంటారు. రాజకీయంగా ఏ కార్యక్రమం చేపట్టినా ఆయనకు దండం పెట్టుకునే బయలుదేరుతారు. తెలంగాణలో అనేక మంది సీనియర్ నేతలకు వైఎస్ తో కలిసి పని చేశారు.

### - వైఎస్ ఇమేజ్‌ను సొంతం చేసుకునేందుకు షర్మిల వ్యూహం

వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇమేజ్ ను కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో వినియోగించుకునేందుకు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకునే అవకాశం ఉంది. వైసీపీలోని వైఎస్ ఆత్యంత ఆత్మీయులకు కూడా ఆహ్వానాలు పంపుతున్నట్లుగా తెలుస్తోంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి అసలైన వారసురాలిగా ప్రజల్లో గుర్తింపు పొందేందుకు షర్మిల ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో వైఎస్ జయంతిని ఘనంగా నిర్వహించడాన్ని టాస్క్ గా తీసుకున్నారు. అదే సమయంలో వైసీపీ నేతలు వైఎస్ జయంతి కోసం ఎలాంటి ఏర్పాట్లు చేయడం లేదు. ఓటమి భారంలో ఉన్ నవారు.. వైఎస్ జయంతి వేడుకలు నిర్వహించే పరిస్థితుల్లో లేరు.

### - ఏ కార్యక్రమం నిర్వహించే స్థితిలో లేని వైసీపీ

అయితే ఇప్పుడు షర్మిల ఘనంగా వైఎస్ జయంతిని వ్యూహాత్మకంగా నిర్వహిస్తున్నందున తాము పట్టించుకోకపోతే వైఎస్ అభిమానులంతా కాంగ్రెస్ వైపు వెళ్లిపోతారన్న ఆందోళన వైసీపీలో వ్యక్తమవుతోంది. అందుకే తమ పార్టీ నేతల్ని వైఎస్ జయంతి కార్యక్రమానికి వెళ్లకుండా చేయాలని అనుకుంటున్నారు. కానీ కొంత మంది నేతలు మాత్రం కాంగ్రెస్ వైపు చూస్తున్నారని వారు వెళ్లే అవకాశం ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. వైసీపీ అగ్రనేతలు కూడా పోటీగా వైఎస్ జయంతి కార్యక్రమం నిర్వహించే అవకాశాలు ఉన్నాయి.

## జిల్లా అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు

# సమన్వయం మరువలేనిది

## - జడ్పీ సర్వసభ్య సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి హేమలత శేఖర్ గౌడ్







మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జిల్లా అభివృద్ధికిఅహర్నిశలు కృషి చేశాననిజడ్పీ చైర్ పర్సన్ .శ్రీమతి హేమలత శేఖర్ గౌడ్ అన్నారు. సర్వసభ్య సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జడ్పీ చైర్ పర్సన్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ . శ్రీమతి హేమలత శేఖర్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ సభ్యుల కాలపరిమితి ముగిసిన కూడా ప్రజల సమస్యలపై ప్రభుత్వ అధికారుల సమన్వయం ఎప్పటికీ అవసరం ఉంటుందని ఈ ఐదు సంవత్సరాల కాలంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగావిశేష కృషిచేసిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై గౌరవ సభ్యులు లేవనెత్తిన అంశాలపైసానుకూలంగా స్పందించి శాఖల వారీగా ప్రణాళికలు తయారు చేసుకుని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు ప్రతి శాఖకు లక్ష్యాలను నిర్దేశించి గత సంవత్సరంలో చేసిన అభివృద్ధి ఇక ముందు తీసుకోవాల్సిన చర్యలు ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నామన్నారు. ప్రతి శాఖల వారీగా సమావేశాలు నిర్వహించుకుంటున్నట్లు వివరించారు. పాలనయంత్రాంగం తరపున జిల్లా పరిషత్ సమావేశంలోసభ్యులు అడిగిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.నర్సంపేట శాసనసభ్యులుసునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ .జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి హేమలత శేఖర్ గౌడ్ 05 సంవత్సరాల పదవి కాలంలో ఇటు అధికారులను అటు ప్రతిపక్షాన్నిగౌరవ సభ్యులను సమన్వయం చేసుకుంటూ మచ్చలేని నాయకురాలుగా ప్రజల మన్ననలను చూరగొన్నారని కొనియాడారు.ఈ ఐదు సంవత్సరాల కాలంలో విజయవంతంగా ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఒక వేదికగా వాడుకుని గౌరవ సభ్యులువిజయవంతంగా పూర్తి చేయడం అభినందనీయమని చెప్పారునిత్యం ప్రజల మధ్యలో ఉండి ప్రజల సమస్యలు తో మాట్లాడి ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేశారన్నారు.శాసనమండలి సభ్యులుసుభాష్ రెడ్డి మాట్లాడుతూ పదవీ విరమణ అనేదిపదవికి విరమణ గాని సేవలకువిరమణ ఉండదని ప్రజల మధ్య పని చేస్తూ ఉంటేఎప్పుడో ఒకప్పుడు ప్రజలు మనకు అవకాశం కల్పిస్తారని నిరుత్సాహ పడద్దని భరోసా కల్పించారు.గౌరవ సభ్యులుఈ 05 సంవత్సరాల కాలంలో చిత్తశుద్ధితో ప్రజలకు సేవలందించారని ఫోటో కాల్ లేకపోయినా కూడా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు సహాయ సహకారాలుకావాలనివివరించారు. భవిష్యత్తులో ప్రజా సంక్షేమ మేలక్ష్యంగా పనిచేసే ఉన్నత పదవులుఅధిరోహించాలని ఆకాంక్షించారు. నారాయణఖేడ్ శాసనసభ్యులుపి సంజీవరెడ్డి మాట్లాడుతూ పార్టీలు ఏదైనా ప్రభుత్వాలు మారిన పదవిలోకి వచ్చిన తర్వాత రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని ప్రభుత్వాలు మారుతూ ఉంటాయి ప్రభుత్వ పాలసీలు కూడా మారుతూ ఉంటాయి. నేను కూడా మీకు లాగే జడ్పిటిసి ఎంపీపీ పదవులు చేపట్టి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ఉంటే ప్రజలు శాసనసభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.మా టర్మ్ అయిపోయిందని చింతనతో ఉండకుండా కొత్త బాడీ వచ్చేవరకు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చూడాలన్నారు. శాసనమండలి సభ్యులు యాదవ రెడ్డి మాట్లాడుతూ ప్రజా జీవితంలోప్రజలలో మంచి గుర్తింపు తెచ్చుకునిఈ ఐదు సంవత్సరాల కాలంలోగౌరవ సభ్యులుమచ్చలేని నాయకులుగా సేవ చేయడం అభినందించదగ్గ విషయమని చెప్పారు.అంతకుముందు వైద్య ఆరోగ్య,వ్యవసాయం,విద్యా విభాగం,పశుసంవర్ధక, విద్యుత్తమ శాఖ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.అనంతరం పదవీ విరమణ పొందినగౌరవ సభ్యులకు జిల్లా పరిషత్ తరపున సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి సభ్యులను గౌరవప్రదంగా పూలబోకేలు శాలువాలతోపూల బొకేలు శాలువాలతో ఘనంగా సత్కరించారుఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, జడ్పిటిసిలు, ఎంపీపీలు ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఎస్సైకి ప్రభుత్వం అండగా నిలబడాలి

### డా. మంచాల లింగస్వామి - ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ (అంసా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి %ఒ% తెలంగాణ మాలల పొలిటికల్ జేఏసీ చైర్మన్



భద్రాచలం(ప్రశ్న న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావు పేటలో ఎస్సైగా భాద్యతలు నిర్వహిస్తున్న శ్రీరాముల శ్రీనివాస్ ను మానసికంగా వేధించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడేలా చేసిన సీఐ జితేందర్ రెడ్డి మరియు నలుగురు కానిస్టేబుళ్ల మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ (అంసా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ మాల పొలిటికల్ జేఏసీ చైర్మన్ డాక్టర్ మంచాల లింగస్వామి మంగళవారం నాడు ఉస్మానియా యూనివర్సిటీలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "సౌమ్యుడిగా, సామాన్య ప్రజల పక్షపాతిగా, అవినీతి మచ్చలేని పోలీసు అధికారిగా ప్రజల మన్ననలు పొంది నిజాయితీగా ఆశ్వరావు పేట పోలీసు స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న దళిత ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ గత ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం బాధాకరం. అశ్వారావుపేట పోలీసు స్టేషనుకు ఐదు నెలల క్రితమే బదిలీ మీద వచ్చిన దళిత ఎస్సై శ్రీనివాసుపై, సీఐ జితేందర్ రెడ్డి అగ్రకుల దురహంకారంతో నాలుగు సార్లు అకారణంగా మెమోలు జారీ చేసి కుల వివక్షతకు ఆజ్యం పోసాడు. మరో నలుగురు కానిస్టేబుళ్లతో కలిసి శ్రీనివాసును అవమానించి, మానసికంగా వేధించి చిత్ర హింసలు పెట్టాడు. ప్రజలను రక్షించాల్సిన బాధ్యతల్లో పని చేస్తున్న తనకే అవమానం జరుగుతుంటే ఎవరికి చెప్పుకోవాలో పాలుపోని స్థితిలో శ్రీనివాస్ ఆత్మహత్యే శరణ్యం అనుకోని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దళిత ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ కు ప్రభుత్వం అండగా నిలబడి మెరుగైన వైద్యం అందించి ప్రాణాలు కాపాడాలి. ఆయన్ను వేధించిన సీఐ జితేందర్ రెడ్డి, మరో నలుగురు కానిస్టేబుళ్లపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోకపోతే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని" హెచ్చరించారు.

## హెచ్‌ఎండీఏ ఇస్తున్న నోటీసులను తక్షణమే ఉపసంహరించుకోవాలి

### - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి మియాపూర్ ప్రభుత్వ భూముల్లో గత 30 సంవత్సరాలుగా నివాసాలు ఏర్పరుచుకొని ఉంటున్న పేద ప్రజలకు హెచ్ఎండిఏ అధికారులు ఇస్తున్న నోటీసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి, బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన నియోజక వర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు, సీనియర్ నాయకులు నాగుల్ గౌడ్ ఆధ్వర్యంలో నోటీసులు అందుకున్న కుటుంబాలను పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మియాపూర్ ప్రభుత్వ భూముల్లో గత 30 సంవత్సరాలుగా నివాసాలు ఏర్పరుచుకొని ముజఫర్ అహ్మద్ నగర్లో ఉంటున్న పేద ప్రజల ఇళ్ళకు గత నెల 27 నుండి హెచ్ఎండీఏ అధికారులు ఖాళీ చెయ్యాలని నోటీసులు అందించి భయభ్రాంతులకు గురి చేస్తూ పేద ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కొందరి రాజకీయ ప్రయోజనాల వల్ల సర్వే నెంబర్ 100,101 లో ఎక్కడినుండో వచ్చి ప్రభుత్వ భూమిని కబ్జా చేయాలని చూసినవారిపై ఈ చర్యకు ప్రేరేపించిన వ్యక్తులపై కఠిన చర్య తీసుకోవాలని కోరారు. ఎవరో చేసిన దుశ్చర్యకు,ఈరోజు అమాయక బస్తీ వాసులకు శాపంగా మారిందని ఏ ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా భారతీయ జనతాపార్టీ వారి తరఫున న్యాయ పోరాటం చేస్తుందన్నారు. హెచ్ఎండీఏ కమిషనర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అవసరమైతే హైకోర్టు,సుప్రీంకోర్టు వరకు వెళ్లి న్యాయ పోరాటం చేసి ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకునే విధంగా ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు మాన్యం, రవికాంత్,లారీ శీను,గౌతమ్, ప్రవీణ్,ప్రకాష్, వినోద్,అయ్యన్న,లక్ష్మణ్ ముదిరాజ్, రాజేష్ గౌడ్,గణేష్ ముదిరాజ్,రామకృష్ణ రెడ్డి, శివారెడ్డి,రాము,పవన్ యాదవ్,పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంథని మున్సిపాలిటీని పర్యవేక్షించిన అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు శ్రీరాం నగర్ లో పారిశుధ్య నిర్వహణ, శ్రీపాద కాలనీ లోని నర్సరీ మొక్కలు, బొక్కల వాగు ఆనుకొని ఉన్న మెయిన్ డ్రైనేజీ సిస్టమ్స్ యొక్క సమస్యలను చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ గార్లతో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ పర్యవేక్షించారు. అలాగే మంథని మున్సిపాలిటీ పలు అభివృద్ధి పనులు నూతన మున్సిపాలిటీ బిల్డింగ్ కొరకు గంగాపూర్ నందు స్థల పరిశీలన ఇంటిగ్రేట్ మార్కెట్ యొక్క స్థలాన్ని పరిశీలించి పూర్తి వివరాలను తెలుసుకోవడం జరిగింది. తదుపరి అభివృద్ధి పనులను వీలైనంత తొందరగా పూర్తి చేసే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య వార్డు కౌన్సిలర్ గుండా విజయలక్ష్మి - పాపారావు, కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర - శంకర్, కొట్టే పద్మ - రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ప్రాంగణంలో ఏటీఎం లు ఏర్పాటు చేయండి

## ఏటీఎంలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు



సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కోర్టు ప్రాంగణంలో ఏటీఎం కేంద్రం కోసం భూమిని కేటాయించమని అభ్యర్థిస్తూ న్యాయవాదులు ఏ.ఎస్. భాస్కర్ గిరి, పిట్ల బాల శంకర్ వినతి పత్రాన్ని సికింద్రాబాద్ కోర్టు 1వ అదనపు ప్రధాన న్యాయమూర్తి సికింద్రాబాద్ అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.వసంత్ కుమార్ కు అంద చేసారు.కోర్టుకి వచ్చే న్యాయవాదులు, క్లయింట్ లు, మహిళలకు, సీనియర్ సిటిజన్లకు అనుకూలమైన బ్యాంకింగ్ సౌకర్యాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, కోర్టు ఫీజు, బెయిల్ కోసం కట్టే బెయిల్ బాండ్ ల కొరకు నగదు డ్రా చేయడానికి చాలా దూరం ప్రయాణం చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఏటీఎం కేంద్రాన్ని కలిగి ఉండటం వల్ల కలిగే ప్రయోజనాలను న్యాయ నిపుణులు, క్లయింట్లు సందర్శకులకు నగదు సులభంగా యాక్సెస్ బ్యాంకింగ్ లావాదేవీల కోసం కోర్టు ప్రాంగణాన్ని వదిలి వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందన్నారు. మెరుగైన భద్రత సౌలభ్యం డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు మద్దతు తెలపడం జరుగుతుందన్నారు.లేఖ కు జవాబుగా న్యాయమూర్తి అధ్యకుడు సానుకూలంగా స్పందించారని భాస్కర్ గిరి తెలిపారు తెలిపారు.

# విద్యార్థులకు వాటర్ కూలర్ అందజేసిన లోకే సోదరులు

## - దివంగత లోకే రాము జ్ఞాపకార్థం అందజేసిన లోకే మనోహర్, లోకే శరత్ లు



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం దివంగత లోకే రాము జ్ఞాపకార్థం వాటర్ కూలర్ అందజేశారు. ఎంతో ఉదార స్వభావం కలిగిన లోకే మనోహర్, లోకే శరత్ లు తమ్ముడు లోకే రాము జ్ఞాపకార్థం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. పేద విద్యార్థులకుసహాయం చేయడం, ఆసుపత్రిలో ఉన్నటువంటి వారికి సహకరించడం, అలాగే కరోనా మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో ఎందరో కరోనా బారిన పడిన బాధితులకు లోకి మనోహర్ లోకి శరత్ లు బాసటగా నిలిచి అందరి ప్రశంసలు అందుకున్నారు. పిన్నవయసులో మృతి చెందిన రాము జ్ఞాపకార్థం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్ మాట్లాడుతూ లోకే మనోహర్, లోకే శరత్ లాంటి దాతల లాంటి సహకారంతో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు టక్కేగారి రాధాకృష్ణ తో పాటు ఉపాధ్యాయులు దహగం లక్ష్మి, ఎం శ్రీదేవి, రేపాల రమేష్, సుజాత, రేణుక, విజయకుమార్, చంద్రమౌళి, మంతెన కృష్ణ, ఫక్రుద్దీన్, రమేషులు పాల్గొన్నారు.

# ఘనంగా రేణుక మాతా అభిషేకం



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో పంటలు సుభిక్షంగా పండి అందరు చల్లగా ఉండాలని పాల్వంచ లలిత పాపగౌడ్ దంపతులు కోరుకున్నారు . అమ్మను నమ్ముకుని చేసిన పనులుసత్ఫలితాలనిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 25 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పాల్వంచ లలిత పాపగౌడ్ దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరికల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్,లక్ష్మి నారాయణ గౌడ్, సంజీవ్ రావు, ఉపేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రితిన్, పెంటమ్మ, యాదమ్మ, లక్ష్మి, లావణ్య,సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన ఆంజనేయులు గౌడ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కౌడిపల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ తునికి నల్ల పోచమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజిరెడ్డి తదుపరి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు ,అనంతరం ఆలయ సమీపంలో లింగంపల్లి గ్రామానికి చెందిన కిషన్ గౌడ్ మరియు వెంకటాపూర్ గ్రామానికి చెందిన శంకర్ శిల్ప పుత్రిక తోటేళ్ళ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారిని ఆశీర్వదించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజి రెడ్డి ఈ కార్యక్రమంలో టీపిసిసి రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, పాషా,మెదక్ జిల్లా యుత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రమేష్, నర్సాపూర్ మండలం ఒబిసిసెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, మహేందర్,అల్తాప్ వెంకటాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం




శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) అంతర్జాతీయ వైద్య దినోత్సవం పురస్కరించుకొని శేరిలింగంపల్లి ప్రభుత్వ వైద్యశాలలో పలువురు వైద్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం వైద్య కేంద్రంలో శాలువాతో పాటు బొకే అందచేసి వైద్య వృత్తిలో చేసిన సేవలను లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మెన్ నందికంది కరుణాకర్ గౌడ్ కొనియాడారు.వైద్య రంగంలో సేవలు అందచేస్తున్న వైద్యులను సన్మానించుకోవడం ఆదృష్టంగా భావిస్తున్నట్లు లయన్ కరుణాకర్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్ జోన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్,లయన్స్ క్లబ్ ఆఫ్ శేరిలింగంపల్లి ఆద్యక్షుడు ప్రసాద్,కార్యదర్శి, లక్ష్మీనారాయణగౌడ్, ట్రెజరర్ గండి చెర్ల జనర్దన్ రెడ్డి అశోక్ గౌడ్, స్వర్ణ లత తదితరులు పాల్గొన్నారు .

# శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ను కలిసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉపేందర్ రెడ్డిని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేసారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి డివిజన్ లో నెలకొన్న పలు సమస్యల,అభివృద్ధి పనుల పై జోనల్ కమీషనర్ తో చర్చించామని అన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన అభివృద్ధి పనులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం జోనల్ కమీషనర్ సానుకూలంగా స్పందించారని,త్వరితగతిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్,కృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

# ఎంపీపీ నల్ల సారిక హనుమంత్ రెడ్డి పదవి విరమణ సభ



ధర్పల్లి(ప్రశ్న న్యూస్)నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ధర్పల్లి ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ నల్ల సరిక హనుమంత్ రెడ్డి పదవీ విరమణ సందర్భంగా సమావేశం ఏర్పాటు చేసి ఎంపీటీసీలను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో బాలకృష్ణ,ధర్పల్లి జడ్పీటిసి బాజిరెడ్డి జగన్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ధర్పల్లి మండల సెక్రటరీలు ఎంపీటీసీలు ప్రముఖులు ఎమ్మార్వో మాలతి ఎంపీఓ రాజేష్, సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, ఎంపీటీసీ స్వామి, పెండ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.వక్తలు మాట్లాడుతూ ఎంపీపీగా మండల అధ్యక్షురాలుగా ఎన్నికైన ప్రజల శ్రేయస్సు కోరే పని చేసిన వీరు ప్రజల గుండెల్లో నిలిచిపోయారని వారన్నారు, పరిపాలన భాగంలో కొన్ని తప్పులు జరిగితే నన్ను క్షమించండి నేను కొత్తగా ఎన్నికైన నాడు ఎంపీపీ అంటే ఏంటో తెలియకుండా ఉన్నాను ఇప్పుడు నా భర్త లేకున్నా నేను పోటీ చేసి గెలిచి పనిచేసేంత ధైర్యం నాకు ఇచ్చారు అని ఆమె అన్నారు.

# ఆర్మూర్ ఏఎస్పీ భూమన్నకు వనపర్తి డివిజన్ ఎస్పీగా పదోన్నతి



ఆర్మూర్(ప్రశ్న న్యూస్) ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ లో గల ఆర్మూర్ సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ పోస్టాఫీసెస్ టఏఎస్పీవోస్ ఊగా విధులు నిర్వహిస్తున్న యం. భూమన్న కు వనపర్తి డివిజన్ ఎస్పీగా పదోన్నతి పొందిన సందర్భంగా ఆర్మూర్ డివిజన్ పరిధిలోని జిరాయత్ నగర్ సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలో పని చేస్తున్న బీపీఎంలు, ఏబీపీఎంలు,ఈడిడీఏల ఆధ్వర్యంలో సంయుక్తంగా మంగళవారం పదోన్నతి బదిలీ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీఎం ఆంజనేయులు,మెయిల్ ఓవారీస్ చంద్రశేఖర్,ఆర్మూర్ సబ్ డివిజన్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ లింబాగౌడ్ లు పాల్గొని, అభినందనలు,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పదోన్నతి పొందిన ఏఎస్పీ భూమన్న మాట్లాడుతూ ఆర్మూర్ డివిజన్లో పనిచేస్తున్న బీపీఎంలు నిజామాబాద్ జిల్లా పేరు ప్రతిష్టలు నిలబెడుతున్నారన్నారు. ఇచ్చిన టార్గెట్ ను ఫుల్ ఫిల్ చేస్తూ బీపీఎంలు తమ షాయా శక్తుల ప్రయత్నిస్తున్నారని, ఈ సందర్భంగా బీపీఎంలందరికీ పేరుపేరునా అభినందనలు తెలియజేశారు.కొత్తగా పోస్ట్ ఆఫీస్ సర్వీస్ లోకి వస్తున్న బీటెక్ లాంటి ఉన్నత స్థాయి విద్యార్హతలు కలిగిన వారు ఇష్టంతో కష్టపడి చదివి బీపీయం గానే ఉండిపోకుండా పదోన్నతి పోస్టుల కొరకు నిర్వహించే పరీక్షలలో పట్టుదలతో కృషిచేసి పదోన్నతులు సాధించాలని, కుటుంబంలో పిల్లల కొరకు బాసటగా నిలవాలని, నేను కష్టపడి చదివి పరీక్షలు రాయడం వల్లే ఈ స్థాయికి వచ్చానని, స్ఫూర్తిదాయకమైన ఉపన్యాసం చేశారు.నన్ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన పోస్టల్ డిపార్ట్మెంట్ సభ్యులందరికీ నా కృతజ్ఞతలు అన్నారు.సమన్వయకర్తగా జింధం నరహరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐజీడీఎస్ ఆర్మూర్ సబ్ డివిజన్ అధ్యక్షులు రమేష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ లింబా గౌడ్,ఎర్రటి శ్రీనివాస్, వెంకటేష్,జగదీష్, రవీంధర్,ముత్తెన్న,వెంకటరమణ, రాజేష్ ,భరత్ ,వేణుగోపాల్, రాజేంధర్ గౌడ్, భూషణ్, పవన్, శేఖర్ ,బాషీద్, భావన,రవళి, సృజన,శ్వేత,మృదుల, కావ్య, తేజస్విని, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులకు సవాల్ విసురుతూ ఒక్క రోజే పలు దేవాలయాల్లో దొంగతనాలు

## - ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్న పోలీసుల డైలాగ్ కు ఇది పెద్ద సవాలే



ధర్పల్లి( ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గల పలు దేవాలయాల లో సోమవారం రాత్రి ఒంటిగంట ప్రాంతంలో దొంగతనం జరిగింది. ధర్పల్లి మండల కేంద్రంలో గల



పెద్దమ్మ ఆలయం, మద్దుల అటవీ ప్రాంతంలో గల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లో ఉండిలా తాళాలు పగలగొట్టి ఉన్నది ఉడుచుకెళ్లినట్టు తెలిసింది. అక్కడి పూజారులు ఎప్పటిలాగే పొద్దున పూజ చేద్దామని వెళ్లిన పూజారులకు తాళాలు పగలగొట్టిన దృశ్యం కనిపించిన వెంటనే వారి సంబంధీకులకు ఫోన్ ద్వారా ఈ విషయాన్ని తెలియజేశారు. విషయాన్ని అందుకున్న ఆలయాల పర్యవేక్షకులు చూసి పోలీసులకు సమాచారం అందివ్వగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. మద్దూల్ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మూడు తాళాలను పగలగొట్టి నగదును ఎత్తుకెళ్లరు శివాలయంలో కూడా దొంగలు పడ్డట్టు తెలిసింది ఎన్ని తాళాలన్న వేయండి ఎన్ని సీసీ కెమెరాలను పెట్టండి మేం చేసే పని చేసుకు వెళ్తాం అన్నట్టుగా ఉంది దొంగలు పోలీసులకు సవాలు విసురుతున్నారు ఒక గుడి కాకుండా రెండు మూడు గుళ్లో జరిగిందంటే పోలీసుల నిర్లక్ష్యం అసలది కూడా ఒక కారణమని గ్రామస్తులు అనుకుంటున్నారు. ఇలానే జరుగుతే నేరం జరిగాక నిద్రలేచినట్టు ఉంటుంది నేరం జరగకముందు ఆపడం చాలా మంచి పనని గ్రామస్తులు అంటున్నారు.

# తృటిలో తప్పిన ప్రమాదం తీవ్రంగా గాయపడ్డ డ్రైవర్

## బైపాస్ లో పెద్దబోనాల వద్ద మినీ బస్ బోల్తా



సిరిసిల్ల(ప్రశ్న న్యూస్) సిరిసిల్ల రెండవ బైపాస్ రోడ్డులో పెద్ద బోనాల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మినీ బస్సు డివైడర్ ను ఢీకొట్టడంతో ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఒంటి గంట సమయంలో కరీంనగర్ వైపు నుండి వస్తున్న మినీ బస్సు బోనాల దగ్గర డివైడర్ ను వేగంగా ఢీకొట్టడంతో ప్రమాదం చోటుచేసుకుంది. డివైడర్ మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభం విరిగి పక్కన పడిపోయింది. ప్రమాద సమయంలో వ్యాన్లు ఎవరు లేకపోవడం తో పెద్ద ప్రమాదం తప్పింది.మినీ బస్సు బోల్తా పడి డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం ప్రాంతీయ వైద్యశాలకు తరలించినట్లు సమాచారం. ప్రమాదం జరిగిన సమయంలో వాహనంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

# పాముతో ఎమ్మెల్యే పద్మారావు ఆఫీసుకు వచ్చిన వ్యక్తి



సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఆఫీసుకు ఓ వ్యక్తి నాగుపామును తీసుకొని రావడంతో ఆయన ఆశ్చపోయారు. ఓ బాటిల్లో పాము పిల్లను తీసుకొని వచ్చి ఏకంగా ఎమ్మెల్యే టేబుల్పై పెట్టారు. ఎన్నిసార్లు మొరపెట్టుకున్నప్పటికీ అధికారులు స్పందించడం లేదని అందుకే తాము ఏకంగా ఒక పామును పట్టుకొచ్చినట్లుగా బాధితులు తెలిపారు. సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు గౌడ్కు ఈ అనుభవం ఎదురైంది. సికింద్రాబాద్ పరిధిలోని తుకారాంగేట్ పరిధి బోయబస్తీలో ఎక్కువగా గంగపుత్రులు నివాసం ఉంటారు. ఈ ప్రాంతంలో తరచూ పాములు సంచరిస్తున్నాయని స్థానికులు ఎన్నో ఫిర్యాదులు ఇచ్చారు. వాటి నియంత్రణ కోసం, మరోసారి రాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికంగా నివాసం ఉండే బస్తీవాసులు ఎమ్మెల్యే టి. పద్మారావు గౌడ్ ను కోరారు.అంతేకాక, వారి బస్తీలో తిరుగుతున్న ఓ నాగుపాము పిల్లను పట్టుకుని ప్లాస్టిక్ బాటిల్లో వేసుకొని నేరుగా ఫిర్యాదు చేసేందుకు వచ్చారు. సీతాఫల్మండిలోని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు గౌడ్ ఆఫీసుకు నేరుగా వచ్చి ఆ బాటిల్ లో ఉన్న నాగుపామును బాటిల్తో సహా తీసుకొచ్చారు. బాటిల్లో ఉన్న పాము బుస కొట్టడం చూసి ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ తో పాటు ఎమ్మెల్యే సిబ్బంది అవాక్కయ్యారు. తమ బస్తీలో పాముల బెడద ఎక్కువగా ఉందని వాపోయారు. గతంలో ఓ బాలిక పాముకాటుతో చనిపోయిందని బస్తీ వాసులు ఎమ్మెల్యేకు వివరించారు. తమ సమస్య గురించి ఎంత మందికి వివరించినా ఎవరూ పట్టించుకోలేదని చెప్తే విని వదిలేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఎమ్మెల్యే సంబంధిత అధికారికి వీడియో కాల్ చేసి బాటిల్లో ఉన్న నాగుపామును ఫోన్లో చూపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి బస్తీలో అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను, తుప్పలను తొలగించాలని ఆదేశించారు. చెత్త కుప్పలను, తుప్పలను, చెట్లను తీసేయాలని, పాములు రాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.

## పోలవరం కడమ్మ స్లూయ్యిజ్ కు మరమ్మత్తులు



పోలవరం (ప్రశ్న న్యూస్) పోలవరం గ్రామంలో కడమ్మ స్లూ0్నిజ్ గేట్లకు మంగళవారం అఖండ గోదావరిరివర్బండ్ ఏఈ సునీల్ బాబు మరమ్మత్తులు నిర్వహించారు. పోలవరం గ్రామానికి ఏటిగట్టుకు కుడివైపున ఉన్న కొండ కాలువల వరద జలాలు గోదావరిలోకి కలిసేందుకు బ్రిటిష్ అయాన్ లో నిర్మించిన కడమ్మస్లూ0్నిజ్ గేట్లు వినియోగం వలన వేట రెండువేల ఎకరాల పంట పొలాలు నీటి ముగినకుండా రక్షణగా ఈ స్లూ0్నిజ్ కాపాడుతుంది.

## మీడియా స్వేచ్ఛను కాపాడేదెవరు.?

- జర్నలిస్టులపై దాడులు సిగ్గుచేటు
- గత ప్రభుత్వ విధానాలను అనుసరిస్తున్న రేవంత్ సర్కార్
- దాడికి పాల్పడ్డ సీఐ ని సస్పెండ్ చేయండి



సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రపంచ స్థాయిలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా రంగంపై పోలీసుల దుశ్చర్యలు సమంజసం కాదని జర్నలిస్ట్ ప్రతినిధులు హెచ్చరించారు.సోమవారం ఉదయం గాంధీ హాస్పిటల్ వద్ద నిరుద్యోగుల నిరాహార దీక్ష చేస్తున్న మోతిలాల్ నాయక్ వార్త కవరేజ్ కి వెళ్లిన కెమెరా జర్నలిస్ట్ సాంబ పట్ల చిలకలగూడ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ మేరకు మంగళవారం చిలకలగూడ గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి పోలీసుల తీరును విమర్శించారు.ఈ సందర్భంగా జర్నలిస్టు ప్రతినిధులు మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి రాజకీయ నాయకులకు,అధికారులకు, వారధిగా ఉంటూ సమాజాన్ని ముందుకు నడిపిస్తున్న ఏకైక ప్రజల నేస్తం మీడియా రంగం అని తెలిపారు.అటు న్యాయానికి,ఇటు చట్టానికి, తన మన అనే భేదం లేకుండా వార్త సేకరణలో 24/7 ప్రజల పక్షాన నిలబడుతూ సేవలందిస్తున్న మీడియా వ్యక్తులపై దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.మీడియా వీడియో గ్రాఫర్ సాంబ పై సాక్షాత్తు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎదుటే అకారణంగా అనుచితంగా చేయి చేసుకున్న చిలకలుగూడ ఎస్ హెచ్ ఓ అనుదీప్ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.ఒక ఏసీపీ ఎదుటే విచక్షణా కోల్పోయి విధుల్లో ఉన్న సంగతి మర్చిపోయి ఒక సీ ఐ వ్యవహరించడం సమంజసం కాదన్నారు.ఒక జర్నలిస్టుపై పబ్లిక్ ప్లేస్ లో ఈ విధంగా ప్రవర్తించిన సీఐ అనుదీప్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులకు వచ్చే బాధితుల పట్ల ఆయన తీరు ఎలా ఉంటుందోనని స్పష్టంగా అర్థమవుతుందని జర్నలిస్టు ప్రతినిధులు విచారం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు జర్నలిస్టుపై జరిగిన దాడిని ఖండించి తక్షణం అతనిపై చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.లేనియెడల నిరసనలను మరింత ఉధృతం చేస్తామని భాగ్యనగర్ జర్నలిస్టు ప్రతినిధులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సత్యం గౌడ్, మున్నూరు చందు,సత్తి రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,రాజశేఖర్, శ్రవణ్, కిరణ్, మహబూబ్, కొత్త కల్పనా, సోనీ, సాంబ, సుదర్శన్,రాజు,చిన్న తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి అక్రమాలను ప్రోత్సహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఏసిపి పై ఎమ్మెల్యే ఆగ్రహం

- సామాన్య పేద, మధ్యతరగతి ప్రజల పై నీ ప్రతాపమా.?
- ఉప్పల్ సర్కిల్ అక్రమ కట్టడాలకు అడ్డగా మారిందా.?
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న ఉప్పల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకటరమణ



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) ఉప్పల్ సర్కిల్ అన్ని డివిజన్లో అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ సామాన్య మధ్యతరగతి ప్రజల పై నీ ప్రతాపం చూపడం ఏమిటని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకటరమణ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఉప్పల్ డివిజన్లో భగయత్ లో అక్రమ కట్టడాలు కడుతున్న అనుమతులు లేకుండా, కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని, సర్కిల్లో ప్రతి డివిజన్లో అక్రమ కట్టడాలు జరుగుతున్న చర్యలు ఎందుకు తీసుకుంటలేరని టౌన్ ప్లానింగ్ అధికారులను ఎమ్మెల్యే ప్రశ్నించారు. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ, ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని టౌన్ ప్లానింగ్ సిబ్బంది అధికారులు వాటాలుగా పంచుకుంటున్నారా అని మండిపడ్డారు.

అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా, సామాన్య మధ్యతరగతి ప్రజలు ఇల్లు కట్టుకుంటే ఫిర్యాదు చేసిన వెంటనే అక్కడ టౌన్ ప్లానింగ్ సిబ్బంది ప్రత్యక్షమవుతారే నాలుగు ఐదు ఫ్లోర్ లు కట్టుకునే బడా బాబులు మీ కంటికి కనపడరా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఎంతటి వారైనా సరే అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించొద్దని, ఫిర్యాదు అందిన వెంటనే అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే ఎందుకు మౌనంగా ఉంటున్నారని, అక్రమ నిర్మాణాలు మీ కంటికి కనబడతలేవా అని ఉప్పల్ సర్కిల్లో అక్రమ నిర్మాణాలు జరగకుండా చూసుకోవాలని ఉప్పల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణా పై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

## అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలి: బండారి లక్ష్మారెడ్డి

- వర్షాలు పడే సమయంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి
- అధికారులు అవినీతికి పాల్పడితే ఉపేక్షించేది లేదు



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) అధికారులు చిత్త శుద్ధితో పని చేసి ఉప్పల్ నియోజకవర్గాన్ని రాష్ట్రం లోనే నంబర్ వన్ నియోజకవర్గం గా తీర్చిదిద్దాలని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.
ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం లో ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన అన్ని విభాగాల సమీక్ష సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అధికారులు డివిజన్ల లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.వర్షాలు పడే సమయంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని,కాలువలు,డ్రైనేజీలు, ఎక్కడ చెత్త లేకుండా చూసుకోవాలని, నియోజకవర్గ అభివృద్ధికై ఎల్లవేళలా ముందుంటానని, ఏ అధికారైన అవినీతి అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని, ప్రజా సమస్యల పై ముందుండాలని సమస్యలు పరిష్కరించడంలో అంతరము కలిసికట్టుగా ముందుకు వెళ్దామని ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ మెంబర్ చిలుక నగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, డి.ఈ.నాగేందర్ తో పాటు వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్ట్ పరిశీలనలో నిపుణుల బృందం



పోలవరం (ప్రశ్న న్యూస్) పోలవరంలో అంతర్జాతీయ నిపుణులబృందం మూడవరోజు పర్యటించింది ఈ సందర్భంగా ప్రాజెక్ట్ కు ప్రాంతానికి చేరుకొని ముందుగా ఈ సి ఆర్ ఎఫ్ జి ఏ పి టూ లో సేకరించిన మట్టి రాతి నమూనాలను పరిశీలించారుమ్యాప్ పాయింటింగ్ ద్వారా సంబంధిత ఇరిగేషన్ అధికారులు సేకరించిన నమూనాల నాణ్యతను బృందానికి అధికారులు వివరించారు

## రాత్రి 12 గంటల నుంచి పెరుగనున్న రీచార్జీ ధరలు

**న్యూఢిల్లీ :** దేశంలో జియో, ఎయిర్ టెల్ వంటి టెలికామ్ దిగ్గజ టెలికామ్ కంపెనీలు ఈ రోజు రాత్రి 12 గంటల నుంచి రీచార్జీ ధరలు పెంచేస్తున్నాయి. కానీ మీరు ఇప్పుడు రీచార్జీ చేస్తే పెరిగే ధరల భారం నుంచి తప్పించుకోవచ్చు. మీ ప్లాన్ యాక్టివ్ గా ఉన్నా సరే నేటి రాత్రి 12.00 గంటల లోపు ఎప్పుడైనా రీచార్జీ చేసుకోండి. జియో, ఎయిర్ టెల్ యూజర్లకు అడ్వాన్స్ గా రీచార్జ్ చేసుకునే వెసలు బాటు ఉంది. మిగతా వారికి ఈ అవకాశం లేదన్న విషయం గుర్తుంచుకోండి.జియో సబ్స్రయిబర్లు ఏ ప్లాన్ అయినా ముందుగానే రీచార్జ్ చేయవచ్చు, కానీ ఎయిర్ టెల్ సబ్స్రయిబర్లు మాత్రం ప్రస్తుతం యాక్టివ్ గా ఉన్న ప్లాన్ తోనే రీచార్జీ చేసుకోవాల్సి ఉంటుంది. వొడాఫోన్-ఐడియా యూజర్లు ఇలా ముందుగా రీచార్జ్ చేసుకోలేరు, వారు మాత్రం భారాన్ని భరించాల్సిందే.

## ఎంపీ రాహుల్ గాంధీ ఖబడ్దార్

- హిందువుల జోలికి వస్తే ఊరుకోం
- బిజెపి నాయకులు - ఎంపీ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

**తాండూరు** ఓటు బ్యాంకు రాజకీయాలతో విచిన్నానికి సృష్టించడానికి సిద్ధమవుతున్న కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ ఖబడ్దార్ అంటూ బిజెపి నాయకులు హెచ్చరించారు. ఈ దేశంలో పుట్టి అన్ని సౌకర్యాలు అనుభవించి హిందూ మనోభావాలను దెబ్బతీస్తూ పార్లమెంటులో ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం అంబేద్కర్ కూడలిలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను బిజెపి నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్, వికారాబాద్ జిల్లా కార్యదర్శి కృష్ణ, పట్టణ అధ్యక్షులు మల్లేశం తదితరులు మాట్లాడుతూ... దేశ చరిత్రలో కాంగ్రెస్ పార్టీ అనేక కుంభకోణాలు అక్రమాలు చేసి దేశ భవిష్యత్తును నాశనం చేసిందని అన్నారు. దేశంలో ఓటు బ్యాంకు రాజకీయాలు చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. అయినా కూడా రాహుల్ గాంధీ పార్లమెంటులో హిందూ సమాజం పట్ల చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డారు. మరో మారు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తూ రెచ్చగొడితే ఖబడ్దార్ అని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు అంతారం లలిత, దోమ కృష్ణ, అంతారం కిరణ్, రజనీకాంత్, జగదీష్, బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఈడీ ముందు హాజరయిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**హైదరాబాద్** ఈడి ఎదుట హాజరైన పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి హజరయ్యారు. మైనింగ్ తవ్వకాల్లో అక్రమాలు పాల్పడ్డారంటూ ఈడీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. మైపాల్ రెడ్డి సోదరుడు మధుసూదన్ రెడ్డి ఇళ్లలో ఈ డి సోదాలు జరిపింది. రెండు రోజులపాటు మహిపాల్ ఇంట్లో ఈ డి అధికారులు సోదాలు నిర్వహించారు. 300 కోట్ల రూపాయల వరకు ప్రభుత్వానికి నష్టం వాటిల్లే విధంగా చేశారని ఆరోపణ. గత వారం రోజుల క్రితం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తో పాటు సోదరుడి ఇంట్లో ఈడి సోదాలు జరిగింది. మైనింగ్ తవ్వకాల్లో ప్రభుత్వానికి టాక్స్ చెల్లించకుండా ఎగ్గొట్టాలని ఆరోపణలు. సంతోష్ సాండ్ అండ్ గ్రానైట్ పేరుతో మహిపాల్ రెడ్డి వ్యాపారం చేస్తున్నారు. 39 కోట్ల రూపాయల వరకు టాక్స్ ఎగ్గొట్టారని ఆరోపణ. మైనింగ్ లో వచ్చిన లాభాలన్నీ రియల్ ఎస్టేట్ తో పాటు వినామి పేర్లతో వ్యాపారాలు జరిగాయి. సంగారెడ్డి పటాన్చెరువు పరిసర ప్రాంతాల్లో మహిపాల్ సోదరుల మైనింగ్ నిర్వహించారు.

## తాడిలో నూతన ఆర్వో వాటర్ ప్లాంట్ని ప్రారభించిన జీవీఎంసీ జిల్లా కమిషనర్



**పరవాడ :** పరవాడ మండలం తాడి గ్రామంలో మంగళవారం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు జీవీఎంసీ అనకాపల్లి జోనల్ కమిషనర్ వి అయ్యప్ప నాయుడు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ ఈ పివి ముకుందరావు ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయించి ఉచిత మంచినీరు సరఫరా కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలతో జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని రాంకి ఫౌండేషన్ ద్వారా ఆర్వో ప్లాంట్ సిద్ధం చేసి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామాన్ని తరలించే వరకు ప్రతి ఇంటికి 20 లీటర్లు ప్రతి రోజు నీటి సరఫరా ఉచితంగా చేయడానికి అధికారుల ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు మాదంశెట్టి నిలబాబు,మాజీ సర్పంచ్ బొడ్డపల్లి అప్పారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి. సత్యనారాయణ, ఫార్మా బల్క్ డ్రగ్స్ అసోసియేషన్ ప్రతినిధులు జే సుబ్బారావు, రామేశ్వరరావు,కోమటి సూరిబాబు, పైలా కృష్ణ, సాలాపు రమణ, గండ్రెడ్డి కనకరాజు, గుమ్మాల రాము, టి. శ్రీను, కోమటి అచ్చిబాబు, రామ్ కి ఫౌండేషన్ ప్రతినిధి శ్రీకాంత్, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఆఫీసర్ పట్ల దురుసుగా ప్రవర్తించిన మంత్రి రామ్‌ప్రసాద్ రెడ్డి భార్య

- ప్రభుత్వం జీతమే ఇస్తుందని కానీ వైసిపి వాళ్లు జీతం ఇస్తున్నారా? అంటూ ఆగ్రహం
- ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం.. మంత్రిని వివరణ ఇవ్వాలని ఆదేశం



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మంత్రి రామ్‌ప్రసాద్ రెడ్డి భార్య హరితారెడ్డి సిఐతో దురుసుగా ప్రవర్తించారు. తనకు ఎస్కార్ట్‌గా రావాలని మంత్రి సతీమణి హుకుం జారీ చేశారు. ప్రభుత్వం జీతమే ఇస్తుందని కానీ వైసిపి వాళ్లు జీతం ఇస్తున్నారా? అని పోలీస్ ఆఫీసర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను 30 నిమిషాల నుంచి వెయిట్ చేస్తున్నానని మీరు ఎక్కడికి వెళ్లారని పొగరుగా మాట్లాడారు. పోలీస్ అధికారి సారీ మేడమ్ చెప్పిన కూడా ఆమె వినిపించుకోలేదు. ఎవరు తనతో ఎస్కార్ట్‌గా వస్తున్నారు అని పోలీస్ అధికారులను డిమాండ్ చేసి అడిగారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ ఘటనపై సిఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రి రామ్ ప్రసాద్‌రెడ్డితో మాట్లాడి వివరణ ఇవ్వాలని చంద్రబాబు చెప్పారు. అధికారులు, ఉద్యోగుల పట్ల అందరూ గౌరవంగా ఉండాలని, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకవస్తే చర్యలు తీసుకుంటామని బాబు హెచ్చరించారు. పోలీసుల పట్ల తన భార్య వ్యవరించిన తీరుపై మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూసుకుంటానని వివరణ ఇచ్చారు.

## ఓడిపోయినా కేసీఆర్‌కు బుద్ధి రాలేదు

**హైదరాబాద్** పీసీసి అధికార ప్రతినిధి భవాని రెడ్డి, స్పోక్స్ పర్సన్స్ కేవీస్వీ చారి,లింగం యాదవ్లు మీడియాతో మాట్లాడారు. భవాని రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ,పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బండకేసి కొట్టినా కేటీఆర్ కు ఇంకా బుద్ధి రాలేదు. లిక్కర్ కేసులో కవితకు బెయిల్ రాలేదని ఆందోళనలు కేటీఆర్, కేసీఆర్ ఉన్నారు. పార్టీ ఫిరాయింపుల కు పాల్పడింది ముందు బీఆర్ఎస్ పార్టీనే కదా. పిరాయింపులకు కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్ పార్టీ. హరీష్ రావు విద్యార్థులను,నిరుద్యోగులను రెచ్చ గొట్టి వాళ్ళ ప్రాణాలతో చెలగాటం అడుతున్నాడు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. అనవసరంగా టైం వేస్ట్ చేసుకోకుండా పోటీ పరీక్షలకు ప్రిపేర్ కావాలని నిరుద్యోగుల విజ్ఞప్తి. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరునెలల్లో నే 30 వేల ఉద్యోగాలు చేపట్టిందని అన్నారు.కేవీస్వీ చారి మాట్లాడుతూ రాహుల్ గాంధీ పై బిజెపి నేతల ట్రోల్ బాధాకరం. ఆయన ఏ ఒక్క మతాన్ని ఉద్దేశించి మాట్లాడలేదు. దేశంలో ఒక మతాన్ని దూరం చేసే కుట్ర జరుగుతుంది. ఈ దేశం మతాన్ని ప్రోత్సహిస్తే మనకు,అంబేద్కర్,అబ్దుల్ కలాం లాంటి గొప్ప నేతలు దొరికే వారా? మతం పేరుతో బీజేపీ దేశాన్ని ఎలుతుంది. దేశం కోసం రాహుల్ గాంధీ కుటుంబం పణంగా పెట్టింది. విద్యార్థులను రెచ్చగొట్టి వాళ్ళ జీవితాలతో బిజెపి,బీఆర్ఎస్ లు అడుకుంటున్నాయని ఆరో?పించారు.లింగం యాదవ్ మాట్లాడుతూ నిరుద్యోగుల పేరుతో బీజేపీ,బిఆరెస్ పార్టీలు కుట్రలు చేస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన నడుస్తుంది. పది ఏండ్లలో రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉంది ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు చర్చకు సిద్ధమా. బీఆర్ఎస్ హాయంలో 16 పేపర్లు లీక్ అయ్యాయి. ఏ సమస్యలైన ప్రభుత్వం పరిష్కరించడానికి సిద్ధంగా ఉంది. ఉద్యోగాలు అడిగితే పకోడీ అన్న చరిత్ర బిజెపి ది. దేశంలో అన్ని శాఖల్లో ఖాళీలు ఉన్నవి. ఏదైనా ఉంటే ప్రభుత్వానికి సూచనలు ఇవ్వండి. ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను రెచ్చగొట్టొద్దు. విద్యార్థుల పేరుతో రాజకీయాలు చేయొద్దని అన్నారు.

## జగన్‌కు ఘన స్వాగతం

**గన్నవరం** వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి బెంగుళూరు నుండి గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. అయనకు మాజీ మంత్రి మేరుగ నాగార్జున, పేర్ని నాని,వెల్లంపల్లి శ్రీనివాస్,ఎమ్మెల్సీలు తలశిల రఘురాం,లేళ్ళ అప్పిరెడ్డి,మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, కైలే అనిల్ కుమార్, సింహాద్రి రమేష్ బాబు,దూలం నాగేశ్వరరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితరులు ఘన స్వాగతం పలికారు. గన్నవరం విమానాశ్రయం జై జగన్ నినాదాలతో మార్మోగింది. తరువాత అయన గన్నవరం విమానాశ్రయం నుండి తాడేపల్లి నివాసానికి బయల్దేరి వెళ్లారు.

## మునిసిపల్ అధికారిపై ఎమ్మెల్యే ఫైర్

**మేడ్చల్** టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకట రమణ అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్నారంటూ పై ఉప్పల్ ఎమ్మెల్యే ఫైర్ అయ్యారు. ఉప్పల్ జీహెచ్ ఎంసీ కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.
అలసత్వం వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకటరమణపై ఎమ్మెల్యే గరం గరంఅయ్యారు. పేదలకు ఒకరకంగా, పెద్దలకు ఒకరకంగా టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరిస్తున్నారంటూ అక్రమ కట్టడాలపై టౌన్ ప్లానింగ్ అధికారుల అలసత్వానికి ఎమ్మెల్యే క్లాస్ తీసుకున్నారు. ఉప్పల్ అభివృద్ధికి తోడ్పటుగా ఉంటూ ప్రజా సమస్యలు తీర్చడానికి అధికారులు ముందు ఉండాలని ఎమ్మెల్యే అధికారులకు తెలిపారు జీహెచ్ ఎంసీ కి ఆదాయం వచ్చే విధంగా అధికారులు వ్యవహరించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు

# పంట కాలువల ఆధునీకరణకు 1.73 కోట్లు మంజూరు

**గుంటూరు** గుంటూరు జిల్లా ప్రతిపాడు నియోజకవర్గ పరిధిలో ఉన్న పంట కాలువల ఆధునీకరణకు ప్రభుత్వం 1. 73 కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు.గుంటూరు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో పంట కాలువలు పూడుకుపోయి రైతులు నీరందక తీవ్ర ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. షార్ట్ టెండర్ తో నాణ్యమైన పనులు చేసి రైతులకు సకాలంలో సాగు నీరు అందించేందుకు ప్రణాళికల రూపొందించినట్లు ఆయన తెలిపారు.ప్రతిపాడు నియోజకవర్గ అభివృద్ధికి ప్రతీనెల సమీక్షించి ప్రాధాన్యతల వారీగా లక్ష్యాలు నిర్ణయిస్తామ ని,నెల రోజులలోపు నియోజకవర్గంలో చేపట్టాలనుకున్న పనులను గుర్తించామని చెప్పారు.గత ఐదేళ్ళలో ప్రభుత్వం కాల్వల గురించి పట్టించుకోలేదని,పూడిక తీత పనులకు గాను మొదటి క్యాబినెట్‌లోనే సీఎం ఆమోదించారని ,నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారిందని అన్నారు

# నకిలీ ఎరువులు,విత్తనాలపై ఉక్కుపాదం

**గుంటూరు** నకిలీ ఎరువులు, విత్తనాలు విక్రయించే వారిని వదిలిపెట్టమని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణాల వద్ద ధరల పట్టికను ఉంచాలని చెప్పారు. మరోవైపు విత్తనాల కృత్రిమ కొరత సృష్టించి రైతులకు అధిక ధరకు విక్రయిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. గుంటూరు జిల్లాలో వ్యవసాయ సన్నద్ధతపై కలెక్టరేట్‌లో అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. రైతులకు అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని అధికారులను పెమ్మసాని చంద్రశేఖర్ ఆదేశించారు. నకిలీ విత్తనాలు, ఎరువులపై విజిలెన్స్, వ్యవసాయ శాఖ నిరంతరం తనిఖీలు చేపట్టాలని సూచించారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృత దేహం

**మేడ్చల్** బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ రహదారి తోట ముత్యాలమ్మ ఆలయం పక్కన అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దాదాపు 35 సంవత్సరాల వయస్సున్న ముస్లిం వ్యక్తి ఉదయం చనిపోయి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే కార్మికులుగా భావించినప్పటికీ మృతుని గురించి ఎలాంటి సమాచారం దొరకలేదు. అతిగా మద్యం సేవించి మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు. ఒంటిపై నడుము బలమైన బయటి దెబ్బ కనిపిస్తుంది.

## పర్యావరణ క్విజ్ పోటీల విజేతలకు

# బహుమతి ప్రధానం



**కమాన్ పూర్** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల జీ.ఎం. కార్యాలయాల ఉద్యోగులకు గత నెల 8వ తేదీన పర్యావరణ పరిరక్షణ అంశంపై నిర్వహించిన క్విజ్ పోటీల విజేతలకు మంగళవారం జి.ఎం. కార్యాలయ ప్రాంగణంలో బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఆర్.జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకరరావు, ఏ.పీ.ఏ. జనరల్ మేనేజర్ కె.వెంకటేశ్వర్లు విజేతలకు బహుమతి ప్రధానం చేసారు.తదుపరి ప్లాస్టిక్ బ్యాగుల వాడకం తగ్గించాలన్న ఉద్దేశ్యంతో అవగాహన కల్పించడం కోసం కొంత మంది ఉద్యోగులకు జూట్ బ్యాగులను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలనీ, దీనిపై మన తోటి వారికి అవగాహన కల్పించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి బ్రాంచ్ సెక్రటరీ ఎం.రామచంద్రరెడ్డి, ఐఎన్టియూసి ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్.వెంకటరమణ, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర బాబు, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి తోపాటు వివిధ విభాగధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో విధులు నిర్వహించండి



**కమాన్ పూర్** చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని ఏ.పీ. ఏ. జీ.ఎం. కే.వెంకటేశ్వర్లు అన్నారు.సింగరేణిలో విధులు నిర్వహిస్తూ వివిధ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగుల డిపెండెంట్ లకు కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులను ఇటీవల జారీ చేయడం జరిగినది. అందులో 69 మంది అభ్యర్థులకు స్థానిక ఎం.వి.టి.సి. లో శిక్షణ కొరకు ఉత్తర్వులను ఇవ్వడం జరిగింది.
ఈ సందర్భంగా మంగళ వారం ఎం.వి.టి.సి నందు నిర్వహించిన కార్యక్రమంలో వారిని ఉద్దేశించి ఏ.పీ.ఏ. జీ.ఎం. శ్రీ కే.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సింగరేణి సంస్థ లో ఉద్యోగం రావడం అదృష్టమని, సంస్థ ఇచ్చేటువంటి శిక్షణ ను సద్వినియోగం చేసుకొని, ఉద్యోగంలో చేరిన తరువాత క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని అన్నారు. అంతేకాకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా విధి నిర్వహణలో ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకుండా అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ భద్రత తో విధులు నిర్వహించాలని, ఎం.వి.టీ.సి శిక్షణ పూర్తయిన వెంటనే ఇచ్చిన గడువులోపు విధులలో చేరాలని అన్నారు.
సింగరేణి సంస్థ లో ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించడానికి ప్రస్తుతం చాలా అవకాశాలు ఉన్నందున, దీనిని సద్వినియోగం చేసుకొని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసమే కాకుండా వారి కుటుంసభ్యుల కోసం కూడా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. కావున ప్రతి ఉద్యోగి సింగరేణి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అనంతరం మొక్కలను నాటారు.
ఈ కార్యక్రమంలో ఎస్వోటుజీఎం బి.సత్యనారాయణ,ఎం.వి.టి.సి. మేనేజర్ మల్లన్న, డి.వై.ఎస్.ఇ. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షను ప్రభుత్వం నెరవేర్చాలి

**- జార్ఖండ్ తరహాలో పింఛన్లు ఇవ్వాలి**

**- తెలంగాణ ఉద్యమ రాష్ట్ర నాయకురాలు సువర్ణ సులోచన**



తెలంగాణ కోసం పోరాడి తెలంగాణ సాధించుకునే క్రమంలో మాపై చాలా కేసులు నమోదయ్యాయి, ఎన్నోసార్లు జైల్లో కెళ్లినం మాలాంటి ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఝార్ఖండ్ రాష్ట్రం తరహాలో తమకు పింఛన్లు అందించాలని తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర నాయకురాలు సువర్ణ సులోచన సీనియర్ న్యాయవాది మాదాటి ప్రభాకర్ రెడ్డి అన్నారు.మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అనునిత్యం పోరాటాలు చేసి తెలంగాణ వచ్చేంతవరకు శ్రమించిన మా ఉద్యమకారులని మివల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించబోతుందని తెలంగాణ ఉద్యమకా కారులను తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రోత్సహించిన కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక తెలంగాణ కోసం అమరులైన 1500 మంది అమరుల కుటుంబాలను పట్టించుకోలేదని, ముఖ్యమంత్రి పదవి అలంకరించిన తర్వాత మా తెలంగాణ ఉద్యమకారులను పూర్తిగా పక్కకు పెట్టేసి గుర్తించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వారిని తెలంగాణ ఉద్యమాన్ని అణచివేయాలని కుట్రలు చేసిన నాయకులకు కెసిఆర్ వారిని చేరదీసి అందలం లెక్కించి మంత్రులను చేసిన ఘనత కల్వకుంట చంద్రశేఖర్ కి దక్కుతుందని వారన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రకటిస్తే ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కనుమరుగై పోతుందని రాజకీయ సర్వేలు చెప్పిన తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడానికి మొగ్గుచూపిందని తెలంగాణ వస్తే అమరుల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని తెలంగాణ ప్రజలు బాగుపడతారని గుర్తించి తెలంగాణను ఇవ్వడం జరిగిందని వారన్నారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా మా ఉద్యమకారులను గుర్తించి మాకు నివాస భూమి, ఇందిరమ్మ ఇండ్లు పింఛన్లు బస్సు ప్రయాణానికి బస్సు పాసులు అందించి ఆదుకోవాలని కోరారు.
ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నామని వారన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు తోకల మల్లేష్ చిదురాల మధుకర్ రెడ్డి ఎస్కే ముజీబ్, మిరియాల రామిరెడ్డి, దాసరి శంకర్, బొడ్డు వెంకటేశ్వర్లు ఎస్.కె చాంద్ భాషా లు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ ఉమా మహేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవం



**గోదావరిఖని** ఎన్టీపీసీ టౌన్ షిప్ వైకుంఠపురం లోని హరిహర దేవాలయం ప్రాంగణం లో శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.శోభకృత నామ సంవత్సర,జేష్ఠ బౌల ధిష్మ ఏకాదశి.ద్వాదశి ప్రతి సంవత్సరంఈ మాస తిథులలో శ్రీ ఉమామహేశ్వర స్వామి వారు ప్రతిష్ఠ అయినా రోజు సందర్భంగా వార్షికోత్సవాలు వైభవోపేతంగా చేస్తున్నామని ఆలయ పూజారి బ్రహ్మశ్రీ రాంపల్లి వామన శర్మ . తెలిపారు.మొదటి రోజు యాగశాలయందు క్షేత్ర పాలక మండపం,నవగ్రహ మండపం, వాస్తుమండపం,బ్రహ్మ కలశ ప్రతిష్టాపన చేసిసాయంత్రం ధ్వజారోహణ.అంకురారోహన శివ కళ్యాణం జరిపినట్లు తెలిపారు.మంగళవారం రెండవరోజుమహాన్యాస రుద్రాభిషేకం,గణపతి హోమం, వాస్తు హోమం,రుద్ర హోమం, శు క్తాలహోమంచేసి సాయంత్రం ధీపోత్సం.58 కలశాల ప్రతిష్టాపన,ఉత్సవ మూర్తుల డోలోత్సవంజరుగుతాయిఅని తెలిపారు.మూడవ రోజు బుధవారంఉత్సవమూర్తులకు , 58 కళాశాలకు అభిషేకం, హోమంపూర్ణాహారతి తదనంతరం నిత్య పూజ ద్వార గిరి ప్రదక్షిణ ఉంటుంది అని తెలిపారు.అలాగే వేద పండితులుశ్రీసత్యనారాయణ సిద్ధాంతివారి చే బ్రహ్మోత్సవాల గురుంచి ప్రవచనం ఉంటుంది అని శ్రీ రాంపల్లి వామన శర్మ. తెలిపారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలి అన్నారు.ఈ కార్యక్రమంలో పండితులు శ్రీ హరి శర్మ, రుద్రభట్ల శ్రీకాంత్. గంగాధర శాస్త్రి, మారుపాక శ్రీకాంత్, ధర్మకర్త గిరి .మాజి కార్పొరేటర్ కోలాని కవిత, రాఎజీటీబిజూప్రనీనివ అయ్యప్ప ధర్మ ప్రచార సభ్యుడు జనగామ తిరుపతి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆపరేషన్.ముస్కాన్-చీనిర్వహణపై

# సమీక్ష సమావేశం

**- బాలకార్మికుల వివరాలు తెలిస్తే సమాచారం ఇవ్వండి**

**- బాల కార్మికుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు - పోలీస్ కమీషనర్.ఎం.శ్రీనివాస్**

**గోదావరిఖని :** జూలై 1 నుండి 31-07-2024 వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్-చీ నిర్వహణగురించి మంగళవారం. రామగుండం పోలీస్ కమిషనర్ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.ఐజి.అద్యక్షతన పెద్దపల్లి,మంచిర్యాల జిల్లాల ఆపరేషన్ ముస్కాన్-చీ టీమ్ పోలీస్అధికారులు,సిబ్బంది. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్,ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్,చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్అధికారులు తో సిపి కార్యాలయంలో సమీక్షాసమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.....గతంలో నమోదైన కేసుల డేటా ఆధారంగాపిల్లలు బాల కార్మికులగాపనిచేస్తున్నహాట్ స్పాట్స్.పై నిఘా ఉంచాలి. గతంలో రెస్క్యూ చేసినపిల్లల యొక్కపరిస్థితిగురించిఅడిగి తెలుసుకోవాలి.స్కూల్ డ్రాప్ అవుట్ పిల్లలనుగుర్తించి వారిని స్కూల్ లలో చేర్పించాలి అదేవిధంగా ఆరోగ్య పరిస్థితి బాగాలేని పిల్లల ను గుర్తించి వారిని సంబందిత హాస్పిటల్లో చేర్పించి పరిక్షలు నిర్వహించి, చికిత్స అందేలా చూడాలి.

ప్రతి షాప్స్ వద్ద ఇక్కడ బాల కార్మికులను నియమించలేదు. బోర్డ్సఏర్పాటుచేపించాలి. బాల్య వివాహాల చేయడం నేరం.బాల్య వివాహాలపై అవగాహనకల్పించాలి.18 సంవత్సరాలలోపు బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలు గొర్రెల,పశువుల కాపరులుగా,కిరాణం షాప్ లలో.మెకానిక్ షాపులలో, హోటళ్లలో.ఇటుక బట్టీలలో, పౌల్ట్రీ ఫామ్.లలొపని చేసిన, పిల్లలురోడ్డుపైభిక్షాటనచేస్తున్న,మరేఇతర ప్రదేశాలలో తప్పిపోయిన,వదిలివేయబడిన పిల్లలు బాలకార్మికులుగా పని చేస్తున్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం,లేదాస్టేట్.హోమ్ కు పంపించడం చేయాలని అన్నారు.

వివిధ కారణాల వల్ల వారి కుటుంబాల నుండి విడిపోయిన తప్పిపోయిన మరియు గుర్తించబడని పిల్లలను గుర్తించడానికి ×దర్పన్.అనే ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. చిన్న పిల్లలతోఎవరైనా బలవంతంగాబిక్షాటన. వెట్టిచాకిరీ చేయించినవారిపై క్రిమినల్ కేసులునమోదుచేసి తగినచర్యలుతీసుకొంటామని,ఆపరేషన్.వ ుస్కాన్ -చీ లో భాగంగా బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రత్యేకంగా ప్రతి డివిజన్ పరిధిలోఒక ఎస్ఐ మరియు నలుగురు సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు.వీరితో పాటు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించాలని సూచించారు.వివిధ డిపార్ట్మెంట్ అధికారులు అందరూ కలిసి సమిష్టిగా ఆపరేషన్ ముస్కాన్-చీ నిర్వహించి బాల కార్మికులు లేకుండా కట్టుదిట్టంగావిధులు నిర్వహించాలని సూచించారు.

పెద్దపల్లి మంచిర్యాల జిల్లాలలో ఎవరైనా బాలకార్మికులను పనిలో పెట్టుకున్న, లేక వారితో బలవంతంగా పని చేయించిన, తప్పిపోయిన,వదిలి వేయబడిన,హింసకు బెదిరింపులకు గురవుతున్న వీధి బాలలను చూసినప్పుడు, 1098 లేదా డయల్ 100, స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సీపీ తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, సిసియస్ ఏసీపీ వెంకటస్వామి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ పెద్దపల్లిశ్రీధర్,చైల్డ్.వెల్ఫేర్.కమిటీ మంచిర్యాల్ చైర్మన్ వహీద్,మంచిర్యాలడి డబ్ల్యు ఓ.చిన్నయ్య,మంచిర్యాల డిఎంహెచ్ఓ.వినీత, డీఎంహెచ్ఓ.పెద్దపల్లి కృపరాణి,ఇతర డిపార్ట్మెంట్ అధికారులు,ఆపరేషన్ ముస్కాన్ టీం పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎవరైనా తప్పు చేస్తే

# తాటతీస్తా..

**- ఎమ్మెల్యే శ్యాంబాబు**

**- దళారి వ్యవస్థ లేదు ....**
**ఎమ్మెల్యే హెల్ప్ లైన్ పుస్తకం**

**- నాయకులు గానీ కార్యకర్తలకు గాని డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవు**



**పత్తికొండ** పత్తికొండ నియోజకవర్గ ప్రజలు సమస్యల పరిష్కారం కోసమే ఎమ్మెల్యే హెల్ప్ లైన్ పుస్తకం ఏర్పాటు చేస్తున్నట్లు పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ పేర్కొన్నారు.పత్తికొండ టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గం పరిధిలోని అన్ని గ్రామాలలోని ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే ఆ సమస్యలను నేరుగా పత్తికొండ టిడిపి కార్యాలయంలో ఉన్న ఎమ్మెల్యే హెల్ప్ లైన్ పుస్తకంలో నమోదు చేయాలని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలకు ఏ సమస్య ఉంటే ఆ సమస్య తమ పేరును మొబైల్ నెంబర్ రాసిపోతే ఆ సమస్య పరిష్కారం చేసి ఫోన్ ద్వారా మీ సమస్య పరిష్కారమైందని వారికి తెలుపుతాం. గ్రామాల్లో ఎక్కడైనా గాని పెన్షన్లు, హౌసింగ్, రేషన్ కార్డ్స్, ఫీల్డ్ అసిస్టెంట్, డీలర్ షిప్పు వంటివి మేము ఇప్పిస్తామని గ్రామాలలో ఎవరైనా నాయకులు గానీ కార్యకర్తలకు గాని డబ్బులు వసూలు చేస్తే వారి తాట తీస్తానని హెచ్చరించారు. ఇవే కాక ఏవైనా సమస్య మేము పరిష్కారం చేస్తాం మాకు డబ్బులు ఇవ్వండని ఎవరైనా అడిగినా, ఎమ్మెల్యే పేరు చెప్పి డబ్బులు అడిగితే వారు నేరుగా టిడిపి కార్యాలయానికి వచ్చి ఈ పుస్తకం ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంబశివారెడ్డి, మండల కన్వీనర్ కడవల సుధాకర్, తిమ్మా చౌదరి, ప్రమోద్ కుమార్ రెడ్డి, తిరుపాల్, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి



**బద్వేలు** బద్వేలు పట్టణంలోని కుమ్మరి కొట్టాల వద్ద సోమవారం రాత్రి టాటా ఏసి వాహనం డి కొట్టడంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు బాలకృష్ణ 49 అక్కడికక్కడే మృతి చెందాడు స్థానిక సురేంద్ర నగర్ లో నివాసం ఉంటున్న బాలకృష్ణ రోడ్డు పక్కన నడిచి వెళ్తుండగా అతివేగంగా వచ్చిన వాహనం అతనిని ఢీ కొట్టింది దీంతో బాలకృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు కాగా బాలకృష్ణ పక్కనే ఉన్న బ్రహ్మంగారి మఠం మండలం పెద్దిరాజు పల్లె ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నాడు ఇతని సొంత మండలం పోరుమామిళ్ల. ఈ ప్రమాదంపై బద్వేలు అర్బన్ పోలీసులు కేసు నమోదు చేశారు బాలకృష్ణకు భార్య ముగ్గురు బిడ్డలు ఉన్నట్లు సమాచారం

## శ్రీవారి బ్రహ్మోత్సవాలలో స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి తో పాటు పలువురు నాయకులు



**బద్వేలు** బద్వేలు పట్టణం శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయ ఆంజనేయస్వామి దేవాలయం నవమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, సింగసాని గురుమోహన్, వైస్ చైర్మన్ గోపాలస్వామి, సుందర రామిరెడ్డి తో పాటు పలువురు నాయకులకు ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకటరమణ, అధ్యక్షులు నిమ్మకాయల గురివి రెడ్డి, శివారెడ్డి, తాతన బోయిన వెంకటసుబ్బయ్య, బండారు సురేష్ బాబు, హరి, పెంచలయ్యతో పాటు పలువురు కమిటీ సభ్యులు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలవా పూలమాలలతో వేద పండితులు ఆశీర్వదించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు

# ములుగు జిల్లాకు కొత్త పేరు

ప్రభుత్వం గెజిట్‌లో ములుగుకు సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా ఆమోద ముద్ర లభిస్తుంది. గిరిజన దేవతలు సమ్మక్క సారక్క మేడారంలో కొలువదీరిని జిల్లాకు ప్రత్యేతలు ఉన్నాయి. పర్యాటక కేంద్రా కూడా జిల్లా విరాజిల్లుతోంది. యూనేస్కో గుర్తింపుపొందిన రామప్ప దేవాలయం ఈ జిల్లాలోనే ఉంది.

# విపక్షాలపై నిప్పులు చెరిగిన మోదీ

ముందు దోషులు చట్టం నుంచి తప్పించుకునేవారని వ్యాఖ్యానించారు. తాము అధికారంలోకి వచ్చాక పరిస్థితి మారిందని, 2014 తర్వాత దోషుల ఇళ్ల వద్ద కూడా బుల్లెట్ల వర్షం కురిసిందని మోదీ అన్నారు. తాము వచ్చాక తీవ్రవాదంపై ఉక్కుపాదం మోపామని స్పష్టం చేశారు. ఎన్డీయే రాకతో బ్యాంకు ప్రతిష్ఠ పెరిగిందని వెల్లడించారు. తాము చేపట్టిన చర్యలతో ప్రపంచవ్యాప్తంగా మన బ్యాంకులపై విశ్వాసం పెరిగిందని పేర్కొన్నారు. కశ్మీర్ లోయలో 370 ఆర్టికల్ తొలగించాక అక్కడ శాంతిభద్రతల పరిస్థితి మెరుగైందని ప్రధాని మోదీ వివరించారు. 370 ఆర్టికల్ ఎత్తివేశాక జమ్మూ కశ్మీర్ లో రాళ్ల దాడులు తగ్గిపోయాయని వెల్లడించారు. తాము వచ్చాక దేశంలో తుప్పు పట్టిన చట్టాలను రద్దు చేశామని తెలిపారు."దేశం మరింత ముందుకు వెళ్లాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఎన్డీయే పదేళ్ల పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థను 10వ స్థానం నుంచి 5వ స్థానానికి తీసుకువెళ్లాం. ముమ్మందు భారత్ ను మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చుతాం, అదే మా లక్ష్యం! ఆత్మనిర్భర్ భారత్ ను సాకారం చేసుకుంటున్నాం. సెల్ ఫోన్లను మనమే సొంతంగా తయారు చేసుకుంటున్నాం. చిప్స్, సెమీకండక్టర్ల ఉత్పాదనలో గణనీయమైన వృద్ధిని సాధించాం. దేశంలో పేదరిక నిర్మూలనకు కట్టుబడి ఉన్నాం. పేదలకు మరో 3 కోట్ల ఇళ్లు నిర్మిస్తున్నాం. మా పదేళ్ల పాలనలో మహిళా సంఘాలను బలోపేతం చేశాం. మూడు కోట్ల మంది మహిళలను లక్షాధికారులుగా మార్చాం. వచ్చే ఐదేళ్లలో మూడింతల వేగంతో పనిచేస్తాం దేశ ప్రజలకు మూడింతల లబ్ధి చేకూర్చుతాం. మా పాలన బాగుందని, మేం చేస్తున్న పనులు ప్రయోజనకరంగా ఉన్నాయనే ప్రజలు ఎన్డీయే కూటమికి మూడోసారి అవకాశం ఇచ్చారు. లోక్ సభ ఎన్నికలతో పాటు జరిగిన 4 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎన్డీయే కూటమి సత్తా చాటింది. ఒడిశాలో జగన్నాథస్వామి ఆశీస్సులతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాం ఆంధ్రప్రదేశ్ లో మా కూటమి క్లీన్ స్వీప్ చేసింది. ఇలా అనేక రాష్ట్రాల ప్రజలు మా పాలన కోరుకుంటున్నారు. కేరళలోనూ మా పార్టీ ఖాతా తెరిచింది. తమిళనాడులోనూ మా ఓటు శాతం పెరిగింది. మహారాష్ట్ర, ఝార?ండ్, హర్యానా రాష్ట్రాల ప్రజలు మా వెంటే ఉన్నారు. ఈసారి కూడా కాంగ్రెస్ ను పక్కన కూర్చోవాలని ప్రజలు తీర్పు ఇచ్చారు. సభలో నినాదాలు చేయడమే మీ పని అని మూడోసారి కూడా కాంగ్రెస్ కు దేశ ఓటర్లు నిర్దేశించారు. ప్రజలు ఇచ్చిన తీర్పుపై కాంగ్రెస్ నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాల్సింది పోయి ఇంకా శీర్షాసనాలు వేస్తున్నారు. అర్థంపర్థంలేని నినాదాలతో కాంగ్రెస్ నేతలు కాలక్షేపం చేస్తున్నారు. కాంగ్రెస్ నేతల ఆందోళనను, వృథా ప్రయాసను దేశ ప్రజలంతా చూస్తున్నారు. 99 సీట్లు వచ్చినందుకే కాంగ్రెస్ నేతలు స్వీట్లు పంచుకున్నారు. కాంగ్రెస్ కు వచ్చింది 100కి 99 సీట్లు కాదు... 543కి 99 సీట్లు. వరుసగా మూడోసారి ఓడిపోయినా కూడా కాంగ్రెస్ లో మార్పు రాలేదు. దేశ ప్రజలు ఏం కోరుకుంటున్నారో ప్రతిపక్ష నేతలకు అర్థం కావడంలేదు. ఇకనైనా ప్రజా తీర్పును గౌరవించడం నేర్చుకోవాలని కాంగ్రెస్ నేతలను కోరుతున్నాను. కాంగ్రెస్ నేతల తీరు చూస్తుంటే ఎన్నికల ఫలితాలను వారు ఏమాత్రం సమీక్షించుకున్నట్టు కనిపించడంలేదు. బీజేపీ, కాంగ్రెస్ ముఖాముఖి పోరాటంలో కాంగ్రెస్ స్ట్రయిక్ రేట్ 26 శాతం మాత్రమే. పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ మిత్రపక్షాల స్ట్రయిక్ రేట్ 50 శాతంగా ఉంది. 16 రాష్ట్రాల్లో ఒంటరిగా పోటీ చేసిన కాంగ్రెస్ ఓట్ల శాతం దారుణంగా పడిపోయింది. మిత్రపక్షాలు చేసిన సాయం వల్లే కాంగ్రెస్ కు అన్ని సీట్లయినా వచ్చాయి. ఒంటరిగా పోటీ చేస్తే కాంగ్రెస్ కు గతంలో వచ్చిన సీట్లే వచ్చేవి. 6 దశాబ్దాల కాంగ్రెస్ పాలన చూస్తే అరాచకం, అవినీతి తప్ప ఇంకేముంది? దేశం నలుమూలలా కాంగ్రెస్ పార్టీ విషం చిమ్మింది. భాషలు, ప్రాంతాలు, వర్గాల మధ్య కాంగ్రెస్ చిచ్చు పెట్టింది. కాంగ్రెస్ నిర్వాకంతో దేశ ఆర్థిక వ్యవస్థ దారుణంగా దెబ్బతింది. కాంగ్రెస్ పెద్దల మనసులో ఒకటుంటే పైకి మరొకటి చెబుతారు. ఇటీవల ఎన్నికల ఫలితాల తర్వాత దేశంలో హింస రాజేసేందుకు ప్రయత్నించారు. కాంగ్రెస్ నేతలు రాజకీయాలు ఏనాడూ దేశ హితం దిశగా సాగలేదు. ఇప్పుడు దేశ ప్రజల సానుభూతి కోసం కాంగ్రెస్ కొత్త డ్రామాలు మొదలుపెట్టింది. ఓబీసీ వర్గాలను కాంగ్రెస్ పార్టీ దొంగలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తోంది. వీరసావర్కార్ పైనా కాంగ్రెస్ నేతలు విమర్శలు చేశారు. చిన్నపిల్లల చేష్టలను ప్రజలు పట్టించుకోరన్న విషయాన్ని కాంగ్రెస్ గ్రహిస్తే మంచిది. అబద్ధాలతో చేసే రాజకీయాలు ఎన్నాళ్లు కొనసాగుతాయి? మొదటి ఎన్నికల్లో ఈవీఎంలపై బురద చల్లారు ఆ తర్వాత రాజ్యాంగం, రాఫెల్ యుద్ధ విమానాల డీల్, రిజర్వేషన్లపైనా దుష్ప్రచారం చేశారు. ఎల్ఐసీ, బ్యాంకులు, అగ్నివీర్ అంశాలపైనా అబద్ధాలు చెప్పారు. రైతులకు ఎంఎస్ పీ ఇవ్వడంలేదని తప్పుడు ప్రచారం చేశారు. ఇలాంటి అబద్ధాలను ప్రజలు నమ్ముతారనుకుంటే ఎలా? అందుకే కాంగ్రెస్ నేతల అబద్ధాలకు ప్రజలు సరైన గుణపాఠం చెప్పారు.విపక్ష నేతల ప్రవర్తన సభ హుందాతనానికి తగినట్లుగా లేదు. వారు ఇకనైనా చిన్నపిల్లల మనస్తత్వం వీడాలి. పార్లమెంటులో ఇలాంటి ప్రవర్తన ప్రజాస్వామ్యానికి మచ్చ తీసుకువస్తుంది. ఎస్సీ, ఎస్టీ, ఇతర పీడిత వర్గాలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీల వ్యతిరేక పార్టీ అని అంబేద్కర్ ఆనాడే చెప్పారు. నెహ్రూ ప్రభుత్వ విధానాలు నచ్చక అంబేద్కర్ రాజీనామా చేశారు. అదే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అంబేద్కర్ ను ఓడించింది. జగ్జీవన్ రామ్ ప్రధాని కాకుండా అడ్డుపడింది కూడా కాంగ్రెస్ పార్టీనే. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి రిజర్వేషన్లకు వ్యతిరేకం. నాడు రిజర్వేషన్లపై నెహ్రూ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖలు కూడా రాశారు. ఇప్పుడు దేశంలోని హిందువులపై దారుణమైన ఆరోపణలు చేస్తున్నారు. హిందూ ఉగ్రవాదం అనే మాటను ప్రచారం చేస్తున్నారు. హిందువులు ఎప్పుడూ హింసను ప్రోత్సహించరు హిందువులు హింసకు వ్యతిరేకం. హిందువులను అవమానించిన కాంగ్రెస్ నేతలను ప్రజలు ఎన్నటికీ క్షమించరు. దేశంలో ప్రతి వ్యక్తి ఈశ్వర రూపంగా హిందువులు భావిస్తారు. కానీ, భక్తిశ్రద్ధలతో పూజించే దేవతలను, అమ్మవార్లను కాంగ్రెస్ నేతలు తూలనాడారు. కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీశాయి. కాంగ్రెస్ నేతలు దేశ సైనిక వ్యవస్థను కూడా విమర్శిస్తున్నారు. సైనికుల మనోబలాన్ని దెబ్బతీసేలా కాంగ్రెస్ వైఖరి ఉంది. రాఫెల్ యుద్ధవిమానాలను ఆటబొమ్మలని ఎగతాళి చేశారు" అంటూ ప్రధాని మోదీ తన ప్రసంగంలో కాంగ్రెస్ ను తూర్పారబట్టారు. సైనికుల ఆత్మవిశ్వాసం పెంచేలా మా చర్యలు ఉంటాయని,. ఎలాంటి ఆపద వచ్చినా తట్టుకునే రీతిలో సైనిక వ్యవస్థను పటిష్ఠం చేస్తున్నామని వెల్లడించారు. రక్షణ రంగంలో సమూల ప్రక్షాళన చేపడుతున్నామని తెలిపారు. దేశంలో అవినీతి, కుంభకోణాలు అనే మాట వినిపించకూడదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పార్టీకి వింత లక్షణం

అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల కోసం పని చేసేవాళ్లే నిజమైన రాజకీయ నాయకులని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నీ సవ్యంగా నడిచాయని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కరెంటు, తాగు నీటి ఇబ్బందులతో పాటు శాంతి భద్రతల సమస్య తలెత్తి మతకల్లోలాలు కూడా చెలరేగడం బాధ కలిగిస్తున్నదని అన్నారు. అప్పుడు ఉన్న అధికారులే ఇప్పుడు ఉన్నప్పుడు శాంతి భద్రతల సమస్య ఎందుకు వస్తున్నదో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపించిందని అన్నారు. పార్టీ నాయకులను సృష్టిస్తుంది కాని నాయకులు పార్టీని సృష్టించరని, మంచి యువనాయకత్వాన్ని తయారు చేస్తామని పేర్కొన్నారు. అత్యున్నత పదవులు అనుభవించిన పార్టీని వీడుతున్న వారు నాలుగు రోజులు పదవులు లేకపోతే ఉండలేరా? అని ప్రజలే అసహ్యించుకుంటున్నారని అన్నారు. రాజకీయాల్లో ఉన్న వాళ్లకు సౌజన్యం, గాంభీర్యం ఉండాలని అలా కాకుండా కొందరు కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తామంటున్నారని కేసీఆర్ తెలంగాణ తెచ్చిండు కాబట్టి మరి దాన్నే చెరిపేస్తారా అని ప్రశ్నించారు. మరో రెండేళ్లలో నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ జరిగే అవకాశం ఉందని తెలంగాణలో నియోజకవర్గాల సంఖ్య 160 వరకు పెరగొచ్చని అన్నారు. మహిళలకు కూడా ఎక్కువ అవకాశాలు వస్తాయన్నారు. జడ్పీ చైర్మన్ ఆత్మీయ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే జి.జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆశన్నగారి జీవన్ రెడ్డి, బాల్క సుమన్, గంద్ర వెంకట రమణారెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వంటేరు ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 213 మంది ఖైదీలకు తెలంగాణ ప్రభుత్వం క్షమాభిక్ష

పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఖైదీల కుటుంబం చేసుకున్న ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలించిన అధికారులు, అర్హులైన ఖైదీల వివరాలను హైలెవల్ కమిటీకి సమర్పించారు. హై లెవల్ కమిటీ విడుదలకు అర్హులైన ఖైదీల జాబితాను క్యాబినెట్ ముందు ఉంచింది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మంత్రివర్గం ఆ ఖైదీల విడుదలకు నిర్ణయం తీసుకుని ఆమోదముద్ర వేసింది. విడుదలకు నిర్ణయించిన ఖైదీల జాబితాకు గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఆమోద ముద్ర వేశారు. సీఎం రేవంత్ రెడ్డి సోమవారం నాడు గవర్నర్ ను కలిసి ఈ విషయంపై చర్చించి, ఖైదీల జాబితా అందజేశారు. గవర్నర్ ఆమోద ముద్ర వేయడంతో ఖైదీల ముందస్తు విడుదలకు తెలంగాణ ప్రభుత్వం మంగళవారం (జులై 2న) ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రకారం 213 మంది ఖైదీలు చర్లపల్లి జైలు నుంచి నేడు విడుదల కానున్నారు. విడుదల కానున్న ఖైదీలలో 205 మంది యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్న వారు, 8 మంది తక్కువ కాలం శిక్షపడిన వారు ఉన్నారు. ఖైదీలకు జైలులో వివిధ వృత్తులకు సంబంధించిన నైపుణ్యం తెప్పించేందుకు శిక్షణలు ఇచ్చారు. మంచి ప్రవర్తన ద్వారా సమాజంలో తిరిగి అందరికీ కలిసిపోవడానికి వారందరికీ కౌన్సెలింగ్ ఇప్పించారు.

# ఏపీలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇక కడప జిల్లా కలెక్టర్‌గా శివశంకర్. విశాఖపట్నం కలెక్టర్‌గా హరేంద్ర ప్రసాద్, పల్నాడు జిల్లా కలెక్టర్‌గా అరుణ్ బాబులను నియమించారు. అలాగే అన్నమయ్య జిల్లా కలెక్టర్‌గా చామకూరి శ్రీధర్, సత్యసాయి జిల్లా కలెక్టర్‌గా చేతన్, నెల్లూరు కలెక్టర్‌గా ఆనంద్, అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్‌గా మహేష్ కుమార్, తిరుపతి జిల్లా కలెక్టర్‌గా వెంకటేశ్వర్, పార్వతీపురం కలెక్టర్‌గా శ్యామ్ ప్రసాద్, అనకాపల్లి కలెక్టర్‌గా కె. విజయ, నంద్యాల కలెక్టర్‌గా రాజకుమారి, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌గా స్వప్నిక్ దినకర్‌లను బదిలీ చేసింది. మరోవైపు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటికే పలువురు ఐపీఎస్, ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. సోమవారం కూడా ఇద్దరు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు.ఏపీ సెంటర్ ఫర్ ఫైనాన్సియల్ సిస్టమ్ అండ్ సర్వీసెస్ సీఈవోగా ఉన్న బి. సునీల్ కుమార్ రెడ్డిని ఏపీ ప్రభుత్వం ఇటీవలే ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్‌గా నియమించింది. అలాగే ఏపీ సెంటర్ ఫర్ ఫైనాన్సియల్ సిస్టమ్ అండ్ సర్వీసెస్ సీఈవోగా వినయ్ చంద్‌ను నియమించింది. అలాగే ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న పీయూష్ కుమార్‌కు, ప్రణాళికాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఏపీ డెవలప్ మెంట్ ప్లానింగ్ సొసైటీ సీఈవోగా బాధ్యతలు అప్పగించారు. తాజాగా 12 జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించారు. ఏపీలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ పాలనలో కీలకంగా వ్యవహరించిన అధికారులను బదిలీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఐఏఎస్ అధికారులు శ్రీలక్ష్మి, ప్రవీణ్ ప్రకాష్, రజత్ భార్గవ వంటి అధికారులను బదిలీ చేసింది. సీఎం పేషీలోనూ ప్రక్షాళన దిశగా పలువురు అధికారులను మార్చారు.

# రైతు భరోసా కోసం కేబినెట్ సబ్ కమిటీ

సర్కార్. పకడ్బందీగా అమలు చేసేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. రైతు భరోసా పథకం అమలుకు విధివిధానాలు రూపొందించేందుకు ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సబ్ కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించనుండగా మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావును సభ్యులుగా నియమించింది. ఈ కమిటీ రైతు భరోసా పథకానికి సంబంధించిన గైడ్ లైన్స్‌ను తయారు చేసి నివేదికను ప్రభుత్వానికి అందించనుంది.రైతులకు పంట పెట్టుబడి సాయం అందించేందుకు గానూ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. కాగా ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ఆ పథకం పేరును రైతు భరోసాగా మార్చేసింది. అయితే కేసీఆర్ సర్కార్ హయాంలో రైతుబంధు కింద ఎకరానికి 10 వేల పెట్టుబడి సాయం ఇవ్వగా రేవంత్ రెడ్డి సర్కారు మాత్రం ఏడాదికి ఒక్కో ఎకరానికి 15 వేల సాయం అందిస్తామని చెప్తోంది. అయితే ఎన్నికల్లో ఇచ్చినట్టుగా అధికారంలోకి రాగానే రైతు భరోసా అమలు చేయాల్సి ఉండగా రైతుబంధు పథకంలో ఎన్నో అవకతవకలు జరిగినట్టుగా ప్రభుత్వం చెప్తోంది.రైతుబంధు పథకం వల్ల సాగుదారుల కంటే ఎక్కువ భూస్వాములే లాభపడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. రోడ్లు, వెంచర్లు, గుట్టల్లో ఉన్న భూములకు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇచ్చిందని చెప్తోంది. ఈ మేరకు రైతు భరోసా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని రేవంత్ సర్కార్ యోచిస్తోంది. ఈ క్రమంలోనే రైతు భరోసా పథకం అమలులో కొంత ఆలస్యం జరుగుతోంది. అయితే రైతుబంధులాగా పాస్ ఉన్న వాళ్లందరికి కాకుండా సాగు చేస్తున్న భూమికి మాత్రమే పెట్టుబడి సాయం అందిచాలని మరోవైపు రైతు భరోసా కోసం పరిమితులు పెట్టే యోచనలో కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉంది. 5 నుంచి 10 ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకే రైతు భరోసా ఇవ్వాలని ఆలోచిస్తున్నట్టు సమాచారం. మరోవైపు రైతులకు కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం కిసాన్ యోజన పథకం గైడ్ లైన్స్‌నే రైతు భరోసా పథకానికి కూడా వర్తింపజేయాలా అని కూడా సర్కార్ ఆలోచిస్తోంది. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకుని పకడ్బందీ గైడ్ లైన్స్ రూపొందించేందుకు ప్రభుత్వం తాజాగా కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. అయితే ఈ సబ్ కమిటీ ఇచ్చే విధివిధానాలను మాత్రమే పరిగణలోకి తీసుకోకుండా వాటిని అసెంబ్లీలో చర్చకు పెట్టి వాటిపై ఆయా పార్టీల నుంచి కూడా సలహాలు సూచనలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. దీంతో రైతు భరోసా పథకంపై రేవంత్ రెడ్డి సర్కార్ ఎలాంటి నిబంధనలు పెడుతుంది ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుంది అని రైతుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

# చంద్రబాబుతో భేటీకి డేట్, ప్లేస్ ఫిక్స్

ముఖ్యమంత్రులు ముందడుగు వేశారు. తొలుత ఏపీ సీఎం చంద్రబాబు సమావేశానికి ప్రతిపాదించగా అందుకు తాజాగా రేవంత్ రెడ్డి కూడా అంగీకారం తెలిపారు. విభజన చట్టంలో ఇరు రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం చంద్రబాబు ప్రతిపాదించిన సమావేశానికి తాను అంగీకరిస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తరపున చంద్రబాబును తాము సాదరంగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు. జూలై 6న హైదరాబాద్‌లోని మహాత్మాజ్యోతిరావు పూలే భవన్‌లో సమావేశం ఏర్పాటు చేసుకొందామని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి అధికారికంగా తన అంగీకారాన్ని ఓ లేఖ ద్వారా చంద్రబాబుకు పంపారు. ఎక్స్‌లో ఓ పోస్టు కూడా చేశారు. "ఏపీ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో అఖండ విజయం సాధించినందుకు శుభాకాంక్షలు. నాలుగోసారి ముఖ్యమంత్రి అయిన మీరు ఎంతో ప్రత్యేకత చాటుకున్నారు. ఈ టర్మ్‌లో మీరు మరింత మంచి పాలన అందించాలని కోరుకుంటున్నాను. జరగబోయే ముఖాముఖి సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులుగా నేను మీ అభిప్రాయాలను గౌరవిస్తాను. విభజన చట్టంలో ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న పెండింగ్ అంశాలు పరిష్కరించుకోవడం చాలా ముఖ్యం. ఇది జరగడం కోసం నేరుగా కూర్చొని మాట్లాడుకుంటనే మంచిది. పరస్పరం ఆలోచనలు పంచుకోవడం, సమస్యల పరిష్కారం కోసం ఉత్తమమైన మార్గాలను అన్వేషించాలి" అని రేవంత్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

# పవన్ కల్యాణ్ చొరవతో వీడిన యువతి మిస్సింగ్ మిస్టరీ

గాలింపు మొదలుపెట్టింది చివరికి ఆమె విజయవాడ రామవరప్పాడుకు చెందిన యువకుడితో జమ్మూలో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే ఇద్దరినీ అదుపులోకి తీసుకుని జమ్మూ నుంచి విజయవాడకు తీసుకొస్తున్నారు. కొద్దీ రోజుల ముందు విజయవాడలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను బాలిక తల్లి కలిశారు. విజయవాడలో తన కుమార్తె చదువుకుంటోందని మైనర్ అయిన ఆమెను ప్రేమ పేరుతో ఓ యువకుడు ట్రాప్ చేశాడని ఫిర్యాదు చేశారు. తాము విజయవాడ మాచవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తమ కుమార్తె జాడ తెలిసినా పోలీసులు స్పందించడం లేదని కన్నీటి పర్యంతం అయ్యారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారని ఆ ఎఫ్ఐఆర్ కాపీని కూడా డిప్యూటీ సీఎంకు అందజేశారు. ఆ వెంటనే పవన్ కళ్యాణ్ మాచవరం సీఐకి కాల్ చేశారు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితుల్ని, జనసేన నేతల్ని మాచవరం పోలీస్ స్టేషన్‌కు పంపించారు. డిప్యూటీ సీఎం ఆదేశాలతో పోలీసులు రంగంలోకి దిగి ఆ బాలిక ఆచూకీని కనిపెట్టారు. మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కాకినాడ జిల్లాలో పర్యటిస్తున్నారు. కాకినాడ కలెక్టరేట్లో శాఖల వారి సమీక్షలు నిర్వహిస్తున్నారు. శాఖల వారీగా కాకినాడ జిల్లాలో ఉన్న పరిస్థితుల్ని పవన్ కళ్యాణ్‌కు అధికారులు వివరించారు. ఈ సమీక్షలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జిల్లాలోని ప్రధాన సమస్యలపై ప్రధానంగా చర్చించారు. అలాగే పంచాయతీరాజ్, గ్రామీణ నీటిపారుదలశాఖల పరిధిలోని పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పవన్ కళ్యాణ్ సోమవారం పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించారు. అక్కడ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతాను అన్నారు డిప్యూటీ సీఎం. నియోజకర్గంలో సమస్యల్ని త్వరలోనే పరిష్కరిస్తానని తెలిపారు పవన్ కళ్యాణ్.

# ఇంకా ప్రజల వద్దే రూ.7581 కోట్లు

**ముంబై :** చెలామణి నుంచి తొలగించిన రూ.2000 నోట్లలో 97.87 శాతం తిరిగి బ్యాంకులకు చేరినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వెల్లడించింది. అయితే రూ.7,581 కోట్ల విలువైన నోట్లు ఇప్పటికీ ప్రజల వద్ద ఉన్నాయని ఆర్బీఐ తన డేటాలో వెల్లడించింది. 2023 మే 19న చలామణిలో ఉన్న రూ. 2000 నోట్లను ఉపసంహరించుకోవాలని ఆర్‌బీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. మే 19, 2023న వ్యాపారం ముగిసే సమయానికి చెలామణిలో ఉన్న రూ.2000 డినామినేషన్ బ్యాంకు నోట్ల మొత్తం విలువ రూ.3.56 లక్షల కోట్లు. జూన్ 28, 2024న వ్యాపారం ముగిసే సమయానికి రూ.7,581 కోట్లకు తగ్గిందిరూ.2000 నోట్లలో 97.87 శాతం జూన్ 28, 2024 నాటికి బ్యాంకులకు తిరిగి వచ్చినట్లు సెంట్రల్ బ్యాంక్ ఒక ప్రకటనలో తెలిపింది. దేశంలోని అన్ని బ్యాంకు శాఖలలో మార్పిడి సౌకర్యం అందుబాటులో ఉంది. మే 19, 2023 నుండి, రూ. 2000 బ్యాంకు నోట్లను మార్చుకునే సదుపాయం కూడా రిజర్వ్ బ్యాంక్ 19 ఇష్యూ కార్యాలయాల్లో అందుబాటులో ఉంది.అక్టోబర్ 7, 2023 గడువు ముగిసిన తర్వాత రిజర్వ్ బ్యాంక్ ఇష్యూ కార్యాలయాలు అక్టోబర్ 9, 2023 నుండి వ్యక్తులు, సంస్థల నుండి రూ. 2000 నోట్లను వారి బ్యాంక్ ఖాతాలలో డిపాజిట్ చేయడానికి స్వీకరిస్తున్నాయి. ఇది కాకుండా, ప్రజలు తమ బ్యాంక్ ఖాతాలలో డిపాజిట్ చేయడానికి దేశంలోని ఏ పోస్టాఫీసు నుండి అయినా ఆర్బీఐ ఏదైనా ఇష్యూ కార్యాలయానికి 2000 రూపాయల బ్యాంకు నోట్లను పంపవచ్చు.

# టిక్కెట్ రేట్లు పెంచాలంటే కండిషన్స్ అప్లై

మాదక ద్రవ్యాలు, గంజాయికి వ్యతిరేకంగా ప్రభుత్వం. దీన్ని అరికట్టడానికి ప్రజల భాగస్వామ్యాన్ని తీసుకుంటోంది. దీనితో పాటు- టాలీవుడ్ సహకారాన్ని కూడా తీసుకునే ప్రయత్నాలు చేపట్టింది. ఇందులో భాగంగా కొన్ని కండిషన్లను పెట్టారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సినిమా టికెట్ల రేట్లను పెంచుకోవడానికి అనుమతులు ఇవ్వాలంటూ తమకు దరఖాస్తు చేసే ప్రతి చిత్ర నిర్మాణ సంస్థ కూడా మాదక ద్రవ్యాల వినియోగం, సైబర్ క్రైమ్ వల్ల కలిగే నష్టాలను వివరించేలా వీడియోను తమకు అందజేయాల్సి ఉంటుందని అన్నారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో, యాంటీ నార్కొటిక్స్ బ్యూరోకు చెందిన కొత్త వాహనాలను రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో మాట్లాడారు. సైబర్ క్రైమ్, డ్రగ్స్ నియంత్రణపై ఒక వీడియోను తప్పనిసరిగా చిత్రీకరించి విడుదల చేయాలని సూచించారు. కొత్తగా విడుదలయ్యే సినిమాలో నటించిన నటీనటులతో ఈ వీడియో తీయాలని కండిషన్ పెట్టారు. ఈ విషయంలో రాజీ పడొద్దని, ఎంత పెద్ద వాళ్లు, ఎవరు వచ్చి విజ్ఞప్తి చేసినా పట్టించుకోవద్దని రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. టికెట్ల రేట్లను పెంచదలిచిన సినిమాలో నటించిన స్టార్లు ఖచ్చితంగా సైబర్ క్రైమ్, డ్రగ్స్ వినియోగానికి వ్యతిరేకంగా రెండు నిమిషాల నిడివి ఉన్న వీడియోను తమకు అందజేయాల్సిందేనని చెప్పారు. టాలీవుడ్ పెద్దలు సమాజం నుంచి ఎంతో తీసుకుంటోన్నారని, కొంతైనా వెనక్కి ఇవ్వాల్సిన బాధ్యత వారిపై ఉందని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. వందల కోట్ల పెట్టుబడిన పెట్టిన సినిమాలకు టికెట్ల రేట్లు పెంచుకుని ఇంకా సంపాదించుకుంటాననుకోవడం మంచిదేనని, సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇవ్వాలని అన్నారు. సైబర్ క్రైమ్, డ్రగ్స్, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ఈ సమాజం నిర్వీర్యమైపోతోందని, కాపాడాల్సిన బాధ్యత సినీ పరిశ్రమ మీద ఉందని స్పష్టం చేశారు రేవంత్ రెడ్డి. థియేటర్‌లో సినిమా ప్రారంభం కావడానికి ముందు ఈ వీడియోలను తప్పనిసరిగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సమాచార మంత్రిత్వ శాఖకు ఆదేశించారు. గతంలో తాను సినిమాలు చూసేటప్పుడు థియేటర్‌లో ప్రధానమంత్రుల కార్యక్రమాలు, వారి విదేశీ పర్యటనలకు సంబంధించిన రీళ్లను ప్రదర్శించే వాళ్లని ఇప్పుడా పరిస్థితి లేదని రేవంత్ రెడ్డి అన్నారు. సినిమా పరిశ్రమ పెద్దలు, థియేటర్ల యజమానులు సామాజిక బాధ్యతను మరిచిపోయారని చెప్పారు. మెగాస్టార్ చిరంజీవి ఇటీవలే యాంటీ డ్రగ్స్‌పై ఓ వీడియోను విడుదల చేసిన విషయాన్ని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయనను కృతజ్ఞతలు తెలిపారు. చిరంజీవి తనవంతుగా ముందుకు వచ్చి ఈ వీడియోను తీశారని, ప్రతి ఒక్క స్టార్ కూడా ఇలాంటి ఆలోచనతో ఉండాలని అన్నారు.

# ధరల నియంత్రణపై ఫోకస్

సచివాలయం వేదికగా వరుసగా సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఈ క్రమంలోనే నిత్యావసరాల ధరల పెరుగుదలపై సీఎం చంద్రబాబు వ్యవసాయశాఖ, మార్కెటింగ్, పౌరసరఫరాల అధికారులతో చర్చించారు. ప్రజలపై నిత్యావసర వస్తువుల భారం తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సమీక్షలో చంద్రబాబు అధికారులను ఆదేశించారు. బియ్యం, కందిపప్పు, టమాటా, ఉల్లి ధరల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. ఈ సమయంలోనే కందిపప్పు ధర పెరగడానికి గల కారణాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. డిమాండ్‌కు సరిపడా సరఫరా లేనందువల్లే కందిపప్పు ధర పెరుగుతున్నట్లు వివరించారు. అలాగే టమాటా, ఉల్లి ధరలు పెరగడం వల్ల ప్రజలపై భారం పడుతోందని ముఖ్యమంత్రికి తెలియజేశారు. దీంతో ధరల నియంత్రణకు ఏం చర్యలు తీసుకోవాలనే దానిపై ప్రణాళిక సిద్ధం చేసుకుని రావాలని అధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. ధరల నియంత్రణ కోసం ఆయా వస్తువులను దిగుమతి చేసుకుందామని చంద్రబాబు సూచించారు. ఇందుకోసం అవసరమైతే కేంద్రంతో సంప్రదింపులు జరుపుదామని అన్నారు. మరోవైపు రాష్ట్రంలోని 122 రైతు బజార్ల నిర్వహణ సరిగా లేదన్న చంద్రబాబు దీని కారణంగా రైతు బజార్ల ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశం నెరవేరడం లేదని అభిప్రాయపడ్డారు.


### ఏపీలో నూతన ఇసుక పాలసీ.. చంద్రబాబు సమీక్ష

మరోవైపు ఇసుక లభ్యత, నూతన ఇసుక పాలసీపైనా చంద్రబాబు సమీక్షించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అనుసరించిన ఇసుక పాలసీపై చర్చించారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వం పాలసీలు మార్చడం వల్ల జరిగిన నష్టాన్ని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం మాట్లాడిన చంద్రబాబు నిర్మాణ రంగానికి అవసరమైన ఇసుకను అందుబాటులోకి తేవడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే స్టాక్ పాయింట్లలో అందుబాటులో ఉన్న ఇసుకను సరఫరా చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ప్రజలకు ఇబ్బంది లేని విధంగా నూతన ఇసుక పాలసీని రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

# హాథ్రస్ ఆధ్యాత్మిక కార్యక్రమంలో విషాదం

హాథ్రస్ (ప్రశ్న న్యూస్)ఉత్తర్ ప్రదేశ్‌లోని హాథ్రస్ తొక్కిసలాట ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. తొలుత 27 మంది చనిపోయినట్టు జాతీయ మీడియాలో వార్తలు ప్రసారమయ్యాయి. కానీ, ఈ సంఖ్య ప్రస్తుతం 115కి చేరుకుంది. వీరిలో ఎక్కువ మంది మహిళలు, చిన్నారులే ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో 150 మందికిపైగా గాయపడినట్టు తెలుస్తోంది. హత్రాస్ జిల్లా సికింద్రా రౌ ఏరియా రతి భాన్పూర్ గ్రామంలో ఓ ఆధ్యాత్మిక గురువు ఏర్పాటుచేసిన సత్సంగ్‌కు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. పోలీసుల వెల్లడించిన సమాచారం ప్రకారం వేదిక వద్ద ఊపిరాడక అసౌకర్యానికి గురైన భక్తులు పరుగులు తీయడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం జరిగిన సమయంలో చాలా వేడి, ఉక్కబోతగా ఉందని పోలీసులు తెలిపారు. "ఇది భోలే బాబా అనే మత బోధకుడి సత్సంగ సమావేశం మంగళవారం మధ్యాహ్నం ఎటావా, హాథ్రస్ జిల్లా సరిహద్దులో ఉన్న ప్రదేశంలో ఈ కార్యక్రమం నిర్వహణకు తాత్కాలిక అనుమతి మంజూరు చేశాం' అని అలీగఢ్ రేంజ్ ఐజీ శలభ్ మాథుర్ తెలిపారు. 'ఘటనా స్థలంలో పెద్ద ఎత్తున గుమిగుడిన భక్తులు బయటకు వెళ్ళే మార్గం లేకపోవడంతో ఒకరిపై ఒకరు పడటంతో తొక్కిసలాటకు దారితీసింది. నేను బయటకు వెళ్లేందుకు ప్రయత్నించినప్పుడు అక్కడ పార్క్ చేసిన బైక్‌లు అడ్డుగా ఉన్నాయి చాలా మంది స్పృహతప్పి పడిపోయారు మరికొందరు చనిపోయారు' అని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఒక బాధితుడు చెప్పాడు. ఈ ఘటనపై స్పందించిన యోగి ఆదిత్య నాథ్ ఇద్దరు మంత్రులను అక్కడకు పంపారు. అలాగే, సీఎస్, డీజీపీలను కూడా వెళ్లాలని ఆదేశించారు. బుధవారం ఆయన హత్రాస్‌కు వెళ్లనున్నారు. యూపీ ప్రభుత్వం తరపున మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. తొక్కిసలాట ఘటనపై హత్రాస్ కలెక్టర్ కుమార్ మాట్లాడుతూ.. "జిల్లా అధికార యంత్రాంగం ఈ ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తు చేపట్టింది గాయపడినవారిని ఆస్పత్రులకు తరలించి చికిత్స చేయిస్తున్నాం ఘటనలో 50-60 మంది వరకు మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు ఇది ఓ ప్రయివేట్ కార్యక్రమం కాగా సబ్-డివిజినల్ మేజిస్ట్రేట్ అనుమతులు ఇచ్చారు అధికారులే భద్రతా ఏర్పాట్లు చేశారు. కానీ, మిగతావి నిర్వాహకులే చేసుకున్నారు. క్షతగాత్రులు, మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయంపే దృష్టిసారించాం" అని తెలిపారు.


# లిఫ్ట్ నుంచి పడి పూజారి మృతి



**సికింద్రాబాద్** సికింద్రాబాద్ ఈస్ట్ మారేడ్ పల్లిలో విషాదం జరిగింది. లిఫ్ట్ నుండి పడి పూజారి మృతి చెందాడు. తుకారాంగేట్ పీఎస్ పరిధిలో ఘటన జరిగింది. మారేడ్ పల్లి లోని డీ ప్రీతం ఇంట్లో పూజ నిర్వహించడానికి పూజారి నర్సింహా మూర్తి వచ్చారు. లిఫ్ట్ రాక ముందే గేట్ తెరచి అందులోకి ప్రవేశించి ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు.

# ఇంటర్నెట్ మూవీ డేటాబేస్‌లో స్టోరీలైన్

## ప్రభాస్ రాజాసాబ్ కోసం అభిమానుల ఆత్రుత




ప్రభాస్ ప్రస్తుతం 'కల్కి' విజయాన్ని ఆస్వాదిస్తున్నారు. ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ కావడంతో అభిమానులంతా ఆయన తర్వాత సినిమా 'రాజాసాబ్' కోసం ఎదురుచూస్తున్నారు. దీంతో ఆ సినిమాకు సంబంధించిన ప్రతీ వార్త వైరల్ అవుతోంది. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రంపై ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ పోర్టల్ 'ఇంటర్నెట్ మూవీ డేటాబేస్' పెట్టిన స్టోరీలైన్ సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. దీనికి టాలీవుడ్ నిర్మాత శ్రీనివాస కుమార్(ఎస్‌కెఎన్) ఫన్నీ రిప్లై ఇచ్చారు. ఇంటర్నెట్ మూవీ డేటాబేస్ 'రాజాసాబ్' స్టోరీ లైన్‌ను తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. 'కొన్ని దుష్టశక్తుల వల్ల ఎదురయ్యే కష్టాలను ప్రేమజంట ఎలా ఎదుర్కొంది' అనే అంశంతో సినిమా రూపొందుతున్నట్లు తెలిపింది. ఈ స్టోరీలైన్ వైరల్ కావడంతో టాలీవుడ్ నిర్మాత స్పందించారు. 'ఐఎమ్‌డీబీ' టీమ్ చాలా తెలివైనది. 'రాధేశ్యామ్' స్టోరీ లైన్‌ను ఈ సినిమాకు కూడా కాపీ చేసింది. సిల్లీ ఫెలో' అని రిప్లై పెట్టారు. దర్శకుడు మారుతి కూడా గతంలో ఐఎమ్‌డీబీ పెట్టిన స్టోరీలైన్‌పై స్పందించిన సంగతి తెలిసిందే. 'అరెరే.. నాకు ఈ స్టోరీలైన్ గురించి తెలియక మరో స్క్రిప్ట్‌తో సినిమా తీస్తున్నాను. ఇప్పుడు ఐఎమ్‌డీబీ సమాజం నా స్క్రిప్ట్‌ను అంగీకరిస్తుందో, లేదో అని ఆయన రాసుకొచ్చారు. 'రాజాసాబ్' విషయానికొస్తే.. ఎలాంటి ప్రచారం లేకుండా దీన్ని ప్రారంభించారు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ తదితరులు ప్రభాస్‌తో ఆడి పాడనున్నారు. ఇప్పటికే పలు షెడ్యూళ్ల షూటింగ్ కూడా పూర్తయింది. ఇందులో ప్రభాస్ సరికొత్త పాత్రలో కనిపించనున్నారు.

# నాని సరిపోదా శనివారం నుంచి సాంగ్ విడుదల




న్యాచురల్ స్టార్ నాని కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం 'సరిపోదా శనివారం'. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో నాని 31గా తెరకెక్కుతున్న సరిపోదా శనివారం నుంచి ఇప్పటికే మేకర్స్ మ్యూజికల్ హీట్ వేవ్ షురూ చేశారని తెలిసిందే. సూర్య మ్యాడ్‌నెస్ కౌంట్ డౌన్ షురూ.. అంటూ ఫస్ట్ సింగిల్ గరం గరం సాంగ్‌ను విడుదల చేయగా నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ మూవీని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేస్తున్నారు.ఈ చిత్రం ఇతర భాషల్లో టైటిల్‌తో విడుదలవుతుంది. ఈ మేరకు గరం గరం సాంగ్‌ను తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేశారు. అంటే సుందరానికి తర్వాత నాని-వివేక్ ఆత్రేయ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ మూవీలో గ్యాంగ్ లీడర్ ఫేం ప్రియాంక ఆరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ యాక్టర్ ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నాడు.

యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ మూవీకి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిర్మిస్తోంది. గ్యాంగ్‌లీడర్ తర్వాత నాని, ప్రియాంకా మోహన్ కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది.

# వెంకటేశ్‌తో అనిల్ రావిపూడి చిత్రం

## - యాక్షన్ నేపథ్యంలో మూవీ







గతేడాది 'భగవంత్ కేసరి' చిత్రంతో సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడి తాజాగా మరో చిత్రానికి శ్రీకారం చుట్టారు. వెంకటేష్‌తో ఆయనొక సినిమా చేయబోతున్నారనే వార్త చాలాకాలంగా హల్‌చల్ చేస్తోంది. కొద్ది రోజుల క్రితం ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. 'ఎఫ్2', 'ఎఫ్3' చిత్రాల తర్వాత వెంకటేశ్ తో అనిల్ పని చేస్తున్న చిత్రమిది. ఇందులో ఓ నాయికగా మీనాక్షి చౌదరిని ఇప్పటికే ఎంపిక చేశారు. తాజాగా మరో నాయిక పాత్ర కోసం ఐశ్వర్య రాజేశ్‌ని తీసుకున్నట్లు ఆయన తెలిపారు. బాపట్ల జిల్లా శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన స్క్రిప్ట్ ను స్వామి పాదాల చెంత ఉంచి పూజలు నిర్వహించారు. అనంతరం అనిల్ రావిపూడి మాట్లాడుతూ 'యాక్షన్ నేపథ్యంలో సాగే సినిమా ఇది. ఇందులో వెంకటేశ్ భార్యగా ఐశ్వర్య, ఆయన ప్రియురాలి పాత్రలో మీనాక్షి చౌదరి కనిపించనున్నారు. ఈ నెల 3 నుంచి చిత్రీకరణ మొదలుపెడతాం. నవంబరులో పూర్తి చేసి వచ్చే సంక్రాంతికి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నాం' అని అన్నారు. ఎస్.వి.సి సంస్థలో వస్తున్నా 58వ చిత్రమిది. దిల్ రాజు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## అడ్వెంచరస్ డ్రామాగా తంగలాన్



కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ సినిమా తంగలాన్ . హిస్టారికల్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి పా రంజిత్ దర్శకత్వం వహిస్తున్నాడు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా వస్తోన్న ఈ చిత్రంలో మలబార్ సోయగం మాళవికా మోహనన్, పార్వతి తిరువొత్తు ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. పశుపతి, డానియెల్ కల్టగిరోన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అడ్వెంచరస్ డ్రామా నేపథ్యంలో బంగారం, రక్తం, కన్నీటి చుట్టూ సాగే కథగా తంగలాన్ ఉండబోతుందని గ్లింప్స్, ఫస్ట్ లుక్ పోస్టర్లు చెప్పకనే చెబుతున్నాయి. విక్రమ్ తంగలాన్‌లో తన పాత్రకు న్యాయం చేసేందుకు ఎంత ప్రాణం పెట్టి రిస్క్ చేశాడో తెలియజేస్తూ మేకర్స్ రిలీజ్ చేసిన వీడియో చూసిన సినీ జనాలు విక్రమ్ డెడికేషన్‌కు హ్యాట్సాఫ్ చెబుతున్నారు.కాగా తంగలాన్ ఎప్పుడు ప్రేక్షకుల ముందుకొస్తుందనే దానిపై ఏదో ఒక వార్త నెట్టింట చక్కర్లు కొడుతూనే ఉంది. ముందుగా వచ్చిన వార్తల ప్రకారం ఈ చిత్రం ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలవుతోంది. ఈ విషయాన్ని నిర్మాత ధనుంజయన్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. తమిళ సినిమాలో ఐకానిక్ మూవీగా నిలిచిపోనుంది. 18వ శతాబ్దం-19వ శతాబ్దం మధ్య సాగే కేజీఎఫ్ బ్యాక్‌డ్రాప్ కథ ఇది. చియాన్ విక్రమ్ యాక్టింగ్ మీ అందరినీ ఆశ్చర్యపరచడం పక్కా. సినిమా ఆగస్టు 15న వస్తుందంటూ క్లారిటీ ఇచ్చేశారు. దీంతో ఫుల్ ఖుషీ అవుతున్నారు విక్రమ్ అభిమానులు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్, నీలమ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కేఈ జ్ఞానవేళ్ రాజా తెరకెక్కిస్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తంగలాన్ నుంచి ఇప్పటికే మాళవికా మోహనన్ లుక్ విడుదల చేయగా.. డీగ్లామరైజ్‌డ్‌గా కనిపిస్తూ

# కల్కిని తట్టుకుని నిలబడ్డ మహారాజు




కంటెంట్ నమ్మి సినిమాలు చేసే స్టార్ యాక్టర్లలో ఒకరు కోలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ సేతుపతి . ఈ స్టార్ హీరో నటించిన తాజా చిత్రం మహారాజ . నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో మక్కళ్ సెల్వన్ 50 గా తెరకెక్కిన మహారాజ జూన్ 14న తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైంది. విడుదలైన మొదటి రోజు నుంచి వసూళ్ల విషయంలో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. ప్రభాస్ కల్కి 2898 ఏడీ ఫీవర్ కొనసాగుతున్నప్పటికీ మహారాజ రికార్డు వసూళ్లు రాబట్టడం విశేషం. మహారాజ మూడో వీకెండ్‌లో వరల్డ్‌వైడ్‌గా రూ.100 కోట్ల గ్రాస్ రాబట్టింది. తాజా సమాచారం ప్రకారం ఇండియావైడ్‌గా రూ.76 కోట్లు, ఓవర్సీస్‌లో రూ.24 కోట్లుగా ఈ వసూళ్లు ఉన్నాయి. ఈ ఏడాది రూ.100 కోట్ల మార్క్ అధిగమించిన తమిళ సినిమాగా మహారాజ రికార్డుల్లోకెక్కడం విశేషం. గత గురువారం విడుదలైన కల్కి 2898 ఏడీ గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద అద్భుతాలు సృష్టిస్తున్నప్పటికీ మహారాజ ఈ స్థాయిలో వసూళ్లు రాబట్టి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుండటం విశేషం. కల్కి 2898 ఏడీ ఐదు రోజుల్లో రూ.600 కోట్లకుపైగా కలెక్షన్లు రాబట్టింది. అంతేకాదు మహారాజ వరల్డ్ వైడ్ బాక్సాఫీస్ వద్ద టాప్ గ్రాస్ సాధించిన అరణ్మనై 4ను అధిగమించడం విశేషం. ఈ హార్రర్ కామెడీ ప్రపంచవ్యాప్తంగా రూ.99 కోట్లు గ్రాస్ సాధించింది. మహారాజ లాంగ్ రన్‌లో రూ.105 కోట్లు వసూళ్లు చేసే అవకాశాలున్నాయని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు.




# పూర్తి కావస్తున్న గేమ్ ఛేంజర్ షూటింగ్

టాలీవుడ్ సినీ జనాలతోపాటు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి గేమ్‌ఛేంజర్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. కాగా ఈ చిత్రం చాలా కాలం నుంచి షూటింగ్ జరుపుకుంటుందని తెలిసిందే. ఇంతకీ సినిమా ఎప్పుడు పూర్తవుతుందో.. కొత్త అప్‌డేట్స్ ఎప్పుడు వస్తాయోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్న అభిమానుల కోసం శంకర్ కాంపౌండ్ నుంచి ఓ క్లారిటీ వచ్చేసింది. గేమ్ ఛేంజర్ షూటింగ్ ఇంకా 10-15 రోజులు మాత్రమే మిగిలి ఉందని శంకర్ చెప్పాడు. ఇండియన్ 2 విడుదలవగానే వీలైనంత త్వరగా గేమ్ ఛేంజర్‌ను పూర్తి చేస్తానని చెప్పడంతో హమ్మయ్య అని ఊపిరి పీల్చుకుంటు న్నారు. ఈ మూవీలో సునీల్, నవీన్ చంద్ర, శ్రీకాంత్, బాలీవుడ్ నటుడు హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరాయ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. గేమ్‌ఛేంజర్‌లో రాంచరణ్ కథానుగుణంగా తండ్రీ కొడుకులుగా కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్.. కాగా తండ్రి పాత్రకు జోడీగా అంజలి కనిపించనుంది. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి పాపులర్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ సమకూరుస్తున్నారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# మీరు మారుతార.?

# మాకు పని చేబుతార.?

- మార్కెట్ ఆఫీస్ కు క్యూ కట్టిన ట్రేడర్స్
- గుర్తుమన్న సార్, కార్యాలయానికి పరుగులు పెడుతున్న కమీషన్ ఏజెంట్లు
- ఒక్కోక్క ట్రేడర్ తో గంటల పాటు చర్చ,ఆ పై లేఖలో వివరణ
- సార్ మాకెం తెలియదు! సీక్రెట్ గా విషయం మార్కెట్ లో సైరనై మోగుతోంది.లో
- అసలు రీకార్డ్ ఎవరు చేశారు.?- ఇద్దరి చర్చ నగరంలో నాట్యమాడుతుంది
- వాస్తవాలు పక్కకు పెట్టి,మీ తలరాత బాగుండాలంటే లేఖలు రాయండి

**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో ఏ విభాగం చూసిన ఏముంది,అంత అవినీతి తప్ప."మీకెం కావాలి,మాకెం ఇస్తారు" అన్నట్లు తయారైంది వ్యవస్థ. అన్ని శాఖల్లో కన్న"వ్యవసాయ శాఖ మరింత భిన్నంగా అధికారులు వ్యవహరిస్తున్నారు.మొన్నటిదాక బిఆర్ఎస్ పార్టీ హయాంలో నేతలు, అధికారులు అందిన కాడికి దొచుకున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దేవా చేసిన విషయం విదితమే.కానీ ఆ అలవాటు మారక కొన్ని విభాగాల్లో కొంతమంది అధికారులు ప్రభుత్వం మారిన అలవాటు పుట్టుకతోనే సంక్రమించినట్లు వ్యవహరిస్తున్నారు.ఈ నేపధ్యంలో పటాన్ చెరువు మార్కెట్ యార్డులో "ఉన్నత శ్రేణి అధికారి వర్సెస్ ట్రేడర్ మధ్య జరిగిన సంభాషణ సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టడమే కాకుండా,ఉన్నత అధికారులకు సైతం ఉన్నదని గమనించి, మొన్న సోమవారం ఉదయం తన కార్యాలయానికి ఒక్కోక్కరిగా వర్తకులను పిలుపించుకొని గంటలు తరబడి వారితో చర్చించారు. అనంతరం రాతపూర్వకంగా లేఖలు తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. కమీషన్ ఏజెంట్లు రాసిచ్చిన చెతిరాతలతో అధికారి తన తలరాత మార్చుకుందాం అనుకుంటూ,ఇద్దరి మధ్య జరిగిన సంభాషణను (రికార్డు అధికారి వర్సెస్ ట్రేడర్) మరిచారు. లైసెన్స్ ఇచ్చే అధికారం ఎవరి ఉంది: మలక్ పేట్ మార్కెట్ యార్డు నుంచి బాంబే హైవే ఉన్న పటాన్ చెరువుకి మార్కెట్ యార్డుని మార్చిన గత ప్రభుత్వం.మూడెళ్లల్లో మూడొందల మంది కమీషన్ ఏజెంట్లు నానారకాల పరిస్థితిలో వ్యాపార లావాదేవీలు నిర్వహించే వారు.అసలు పటాన్ చెరువు మార్కెట్ యార్డు విస్తీర్ణం 13 ఎకరాల 20 గుంటలు. కూరగాయల కమిషన్





రీకార్డు చేరింది అంటే అందులో ఉన్న సంభాషణ ఎంత విలువైనదో మనందరికీ తెలిసిందే! ఇలా తప్పు మీద తప్పు చేసుకుంటూ పొతున్న యార్డు అధికారి.పేపర్లో వచ్చిన కథనానికి ఉన్నత శ్రేణి అధికారి కి నోటిసులు జారీ అయినట్లు విశ్వసనీయ సమాచారం.ఈ నేపధ్యంలో అధికారి తన పదవికే గండం ఏజెంట్లు 260 కాగా,40 మంది గ్రేన్ మర్చేంట్స్.సరైనా మౌళిక సదుపాయాలు లేకపోయినా కూడా వ్యాపారం విస్తరించాలన్న నేపధ్యంలో అహర్నిశలు శ్రమించే తమ సత్తా చాటుకున్నారు వ్యాపారస్థులు.అసలైన విషయం ఏమిటంటే ఉన్న 300 ల షాపుల్లో కొంతమంది"కరోనా సమయంలో"వ్యాధి సోకి, మరికొందరు కరోనా లక్షణాలతో ఇంటికే పరిమితం అయ్యారు.మార్కెట్ ఫీజు, అసెస్మెంట్ ఫీజు చెల్లించక పోవడంతో పదుల సంఖ్యలో కమీషన్ జెంట్ల లైసెన్స్ లు క్యాన్సల్ చేశారు యార్డు అధికారులు.దానిలో కొంతమంది కోర్టు మెట్లు ఎక్కితే

, మరికొందరు డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ ఉన్నత అధికారులకు "లేఖ"ద్వారా మోర పెట్టుకున్నారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉన్నత శ్రేణి అధికారిరాకతో "20 లైసెన్స్ లు ఇవ్వడం,అది మార్కెట్ యార్డుకు సంబంధం లేని వ్యక్తులకు అందజేయడం పట్లసర్వత్ర విమర్శలకు దారితీసింది.పటాన్ చెరువు మార్కెట్ యార్డులో కమిటీ లేకపోవడంతో ఇన్చార్జిగా ఉన్నఛాయాదేవి అధికారి ఉన్నత అధికారుల అంగీకారం లేకుండా అసలు లైసెన్స్ లు

ఎలా జారీ చేస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు.అలాగే ఈ విషయం పై పటాన్ చెరువు కమీషన్ ఏజెంట్ల, ట్రేడర్లు కలిసి "రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయానికి

వెళ్లి లిఖితపూర్వకంగా సంబంధింత అధికారికి లేఖ అందజేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## పక్కా సమాచారం.?

అసలు పటాన్ చెరువు మార్కెట్ యార్డుకి ఎం జరిగింది.ఐదు నెలల క్రితంయార్డు అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఉన్నత శ్రేణి అధికారి ఎల్ శ్రీనివాస్.ఆయన రాకతో యార్డులో నిత్యం సమస్యలు నెలకొన్నాయి.విషయం అర్థం చేసుకున్న కమీషన్ ఏజెంట్లు మార్కెట్లో గత నాలుగేళు ్లగా విధులు నిర్వహిస్తున్న సూపర్వేజర్ మహబూబ్ని ఆశ్రయించారు.ఆయన సలహా సూచనలకు మేరకు వచ్చిన అధికారి ఆగడాలకు బుద్ధి చెప్పాలంటే అందరూ కలిసి ఎదురు తిరుగాలి, అధికారి మాటలు రీకార్డ్ చేయాలి, వీలైతే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి అని చెప్పింది సూపర్వైజర్ మహబూబ్ అంటూ, ఇప్పుడేమో అధికారి మంచివాడు అంటూ యార్డులో చోటు చేసుకున్న సంఘటనలు అవాస్తవమని రేఖలు రాసి ఇవ్వండి అంటూ ఉచిత సలహాలు సూచనలు చేసి గత పదిహేను రోజులుగా చోటు చేసుకుంటున్న సంఘటనలపై పూర్తి బాధ్యత ఆయనదే అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## తెలంగాణలో పడకేసిన పాలన

### - హరీష్ రావు



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)** తెలంగాణభవన్ లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ప్రెస్ మీట్ లో మాట్లాడారు. కాంగ్రెస్ ఏడు నెలల పాలనలో గ్రామాలు, పట్టణాల్లో పాలన పడకేసింది. గ్రామాల అభివృద్ధి ముఖ్యమని కేసీఆర్ గారు పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలు చేపట్టారు. పారిశుధ్యం పడకేసింది. పట్టించుకోవాల్సిన ప్రభుత్వం మొద్దు నిద్ర పోతున్నది. ఏడు నెలల్లో నయా పైసా కూడా పల్లె, పట్టణాలకు విడుదల చేయలేదు. మేము ప్రతి నెలా నిధులు విడుదల చేశాం. బి ఆర్ ఎస్ పాలనలో పల్లెలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి. సర్పంచుల కాలం ముగిసింది. జిల్లా పరిషత్ కాలం ముగుస్తున్నది. ఎన్నికలు నిర్వహించలేదు. నాడు 87 ట్రాక్టర్లు మాత్రమే ఉంటే, నేడు 12,769 పంచాయతీల్లో ట్రాక్టర్లు. దీనదాయల్, సంసద్ ఆదర్శ యోజన అవార్డులు తెలంగాణకు వచ్చాయి. కాంగ్రెస్ పాలనలో పల్లెలు కన్నీరు పెడుతున్నాయి. అస్తవ్యస్తం అవుతున్నాయి. ట్రాక్టర్లు మూలన పడ్డాయి. పెట్రోల్ కూడా పోయించే పరిస్థితి లేక అధికారులు ఇబ్బంది పడుతున్నారు. రోడ్ టాక్స్ లేదు, బీమా లేదు అని ట్రాక్టర్లు సీజ్ చేస్తున్నరు. పంచాయతీ సెక్రటరీలు చెప్పినా అధికారులు వినడం లేదు. సొంత డబ్బులు పెట్టీ పంచాయతీ సెక్రటరీలు డీజిల్ పోయిస్తున్నారు. బుగ్గలు పెడుతున్నరు. పారిశుధ్య కార్మికులు 7 నెలలు జీతాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కరెంట్ బిల్లులు కట్టడం లేదు. ట్రాక్టర్ ఇన్స్టాల్మెంట్ కట్టడం లేదు. గ్రామ పాలన అస్తవ్యస్తం అయ్యింది. పంచాయతీల్లో డబ్బులు లేక చెత్త ఎక్కడిక్కడ పేరుకు పొయ్యింది. స్పెషల్ డ్రైవ్ కాదు, ఉన్న చెత్త ఎత్తుకోవడం లేదు. ప్రజా పాలనలో పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇవ్వరా? జీతాలు లేకుండా వాళ్లు ఎలా బతుకుతారు? ఎందుకు సమీక్షలు చేయడం లేదు. సమయం ఉండటం లేదా. చివరకు గవర్నర్ ను కలిసి సర్పంచులు వినతి ఇచ్చే పరిస్థితి వచ్చిందని అన్నారు.వానాకాలం వచ్చింది. పంచాయతీల్లో డబ్బులు లేక ట్రాక్టర్ డీజిల్ పైసలు లేవు, ఫాగింగ్ లేదు, విద్యుత్ నిర్వహణ లేదు. మేము ప్రతి నెలా రూ. 275 కోట్లు, ఏటా రూ. 3330 కోట్లు పల్లెల్లో అభివృద్ధి కోసం ఇచ్చాం. పట్టణాలకు ఏటా 1700 కోట్లు ఇచ్చే వాళ్ళం. మీరు ఏడు నెలల్లో ఎందుకు ఏడు పైసలు ఇవ్వలేదు. స్థానిక సంస్థలను ఎందుకు నిర్వీర్యం చేస్తున్నారు. మలేరియా, డెంగీ వైరల్ జ్వరాలు ప్రభలితే బాధ్యత ఎవరిది. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి నిధులకు గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేశాం. పల్లె, పట్టణ ప్రగతి కోసం 20 వేల కోట్లు ఖర్చు చేశాము. ఎంత దారుణం అంటే ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు కూడా జీతం రాలేదు. రిటైర్మెంట్ శాలువాలు కప్పుకొని జీతాలు రాలేదు అని అంటున్నారు. తక్షణం పారిశుద్ధ్య కార్మికులకు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ లకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రజా పాలన, ఇందిరమ్మ పాలన అంటే ఇదేనా? అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడి అని పోస్ట్ పెట్టీ కృషి చేస్తే నిర్వీర్యం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, చేసిన పనులకు గాను సర్పంచులకు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి. గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు ప్రభుత్వ నిధులు విడుదల చేయాలి. పారిశుద్ధ్య కార్మికులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు పెండింగ్ జీతాలు విడుదల చేయాలని అన్నారు.వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉంది కాబట్టి, గ్రామాలు, పట్టణాల్లో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి, పారిశుద్ధ్యం పెంపొందించాలి. నిరుద్యోగులను నిలువున ముంచారు. సంక్షేమాన్ని సమాధి కట్టారు. క్షలు తప్ప పింఛన్లు లేవు. చంద్రబాబు బకాయిలతో కలిపి 4 వేల ఫించన్ ఇస్తే, ఇచ్చేవి ఇవ్వడం లేదు. పెంచడం లేదు. రెండు నెలల ఆసరా పింఛను వెంటనే విడుదల చేయాలి. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన పాపానికి ఆత్మహత్య చేసుకుంటున్న అని ఒక రైతు ప్రభాకర్ ఖమ్మంలో చనిపోయారు. ఎంతో బాధ వేసింది. ఆయన ఆత్మహత్య బాధాకరం. వీడియో చూస్తే కన్నీళ్లు వస్తున్నాయి. రాష్ట్రంలో ఎంత దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. ప్రభాకర్ తండ్రి పోలీసు స్టేషన్ వెళ్లి ఫిర్యాదు చేస్తే తీసుకోవడం లేదు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ఎంత దారుణంగా తయారైంది. ప్రభాకర్ చావుకు కాంగ్రెస్ పాలన కారణం. ఎస్సై, ఎమ్మార్వో, కలెక్టర్ వీరిలో ఎవరు పట్టించుకున్నా న్యాయం జరిగేది. ఏ రైతు ప్రాణాలు కోల్పోవద్దు. ప్రశ్నించే బాధ్యతను ప్రజలు మాకు అప్పగించారు. మీకు ఏదైనా కష్టం ఉంటే అధికారులకు చెప్పండి. వారు వినకుంటే మాకు చెప్పండి. మీ తరుపున పోరాటం చేస్తం. అండగా ఉంటాం. చావుకు కారణమైన వారిపై కేసులు నమోదు చేయకుండా, వీడియో తీసిన వారి మీద కేసులు పెడతారట. ఆ రైతు నేరుగా మీ పేరు చెప్పారు రేవంత్ రెడ్డి గారు. ఆ రైతు తరుపున రేవంత్ రెడ్డి కి చెబుతున్నాం అరెస్టు చేసి కేసులు పెట్టీ, ఆయన భూమి ఆయనకు అప్పగించాలి. ప్రభాకర్ కుటుంబానికి 25 లక్షల ఎక్స్గ్రేసియా, కుటుబంలో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. వాస్తవాలు తెలిసేలా, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకునేలా ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర విభజన సమస్యల మీద లేఖ రాశారు సంతోషం. రాష్ట్రం ఏర్పడ్డ తొలినాళ్ళలో 7 మండలాలు, లోయర్ సీలేరు ఏపీలో కలిపారు. కెసిఅర్ నాడు తీవ్రంగా స్పందించి, నిరసన తెలిపారు. బిల్లు పెట్టింది బిజెపి, మద్దతు ఇచ్చింది కాంగ్రెస్. మీ సహచరుడు మీదనే ఎన్డీయే ప్రభుత్వం ఆధారపడింది. చంద్రబాబు మీద ఒత్తిడి చేసి 7 మండలాలు, లోయర్ సీలేరు మనకు వచ్చేలా చేయాలి. ఆ తర్వాత విభజన హామీల గురించి మాట్లాడాలని అన్నారు.

## లోక్‌సభలో రాహుల్ వ్యాఖ్యలు దారుణం

- కోట్లాదిమంది హిందువులకు అవమానం
- దేశానికి రాహుల్ క్షమాపణలు చెప్పితీరాలి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి డిమాండ్



**న్యూఢిల్లీ,( ప్రశ్న న్యూస్) :** లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హిందువులపై చేసిన అనుచిత వ్యాఖ్యలు పెద్ద దుమారమే రేపాయి. ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్రమంత్రులు.. రాహుల్ గాంధీ వెంటనే హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే తాజాగా రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై మరో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ప్రభుత్వానికి జవాబుదారీగా, ప్రజల గొంతుకుగా ఉండే ప్రతిపక్ష నేత.. ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు..నాడు వాజ్‌పేయి, అద్వానీ, సుష్మా స్వరాజ్ లాంటి దిగ్గజాలు ఈ ప్రతిపక్ష నేత పాత్రను ఎంతో బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తే.. నేడు అందుకు విరుద్ధంగా రాహుల్ గాంధీ వ్యవహరించారని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ తన తొలి ప్రసంగంలో బాధ్యతారహిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. లోక్‌సభ వేదికగా రాహుల్ గాంధీ హిందువులపై విద్వేషపూరితమైన వ్యాఖ్యలు చేసి.. ఆయనకు హిందూ సమాజంపై ఉన్న వ్యతిరేకతను మరోసారి తన వ్యాఖ్యల్లో రుజువు చేసుకున్నారన్నారు. ప్రధాని మోదీతో పాటు బీజేపీ పార్టీపై ఉన్న ద్వేషాన్ని రాహుల్ గాంధీ మరోమారు చూపించారన్నారు.హిందువులను అవమానించడం ఇండియా కూటమికి ఇదేం కొత్తకాదని.. గతంలోనూ కాంగ్రెస్, ఆ పార్టీలోని కూటమి సభ్యులు పలుసార్లు హిందూ సమాజంతో పాటు సనాతన ధర్మాన్ని సైతం అవమానించారని కిషన్ రెడ్డి చెప్పారు. 2014లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు హిందువులను శిక్షించే విధంగా మత హింస బిల్లును రూపొందించేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని గుర్తు చేశారు. కాగా, లోక్‌సభలో హిందువులపై ద్వేషపూరిత ప్రసంగం చేసిన రాహుల్ గాంధీ.. మొత్తం హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు .

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో

## 50 శాతం రాయితీ కల్పించాలి : టీజేఎస్ఎస్

- జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ కల్పించాలి: గౌటి రామకృష్ణ
- అక్రిడేషన్ కార్డుల జారీ ప్రక్రియలో పారదర్శకత పాటించాలి: సద్దాం
- జర్నలిస్టుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లండి
- జర్నలిస్టులకు ఉచిత టోల్గేట్ సౌకర్యం కల్పించాలి





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో చదివే జర్నలిస్టు ల పిల్లలకు ఫీజులో రాయితీని కల్పించాలని టీజేఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ ఆధ్వర్యంలో టీజేఎస్ఎస్ ప్రతినిది బృందం మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ల నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో జర్నలిస్ట్ ల కుటుంబాలు ఎదుర్కొంటున్న ఫీజు ల సమస్య ను ఛైర్మన్ కి వివరించారు. ప్రస్తుతం ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు అధికంగా ఉన్నాయని, వాటిలో పిల్లలను చదివిస్తున్న పేద, మధ్యతరగతికి చెందిన జర్నలిస్టులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జర్నలిస్టుల ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకొని వారి పిల్లలకు కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులో 50 శాతం రాయితీ ఇప్పించాలని ఛైర్మన్ కి విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రస్తుతం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలను మీడియా అకాడమీ ఛైర్మన్ తో చర్చించారు. ముఖ్యంగా అక్రిడేషన్ కార్డుల జారీలో జరుగుతున్న అవకతవకలపై దృష్టి సారించాలని కోరారు. కొన్ని సంస్థలు ధనార్జనే ధ్యేయంగా అక్రిడేషన్ కార్డులను అమ్ముకుంటున్నాయని, అక్షరం ముక్కరాని వారు కూడా జర్నలిస్టులుగా చలామణి అవుతున్నారని తెలిపారు. దీనితో నిజమైన జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని అక్రిడేషన్ కార్డుల జారీ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని కోరారు. టీజేఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ మాట్లాడుతూ తమ వినతులపై ఛైర్మన్ సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలను మీడియా అకాడమీ ఛైర్మన్ తో చర్చించామని వెల్లడించారు. జర్నలిస్టులకు ఫ్రీ టోల్గేట్ అమలు తో పాటు జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు సద్దాం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు చాలా ఇబ్బందులు కలిగాయని ప్రస్తుతం రేవంత్ సర్కార్ ఈ సమస్యలపై దృష్టి సారించి తీర్చాలన్నారు. అదే విధంగా జర్నలిస్టుల సమస్యలపై త్వరలో ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేస్తామని సద్దాం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్ యాలాల, జాయింట్ సెక్రెటరీ శంకర్, ఉపాధ్యక్షుడు వెంపటి విజయ్ కుమార్, కోశాధికారి సతీష్, సోషల్ మీడియా కన్వీనర్ కృష్ణమోహన్, ప్రసాద్, కార్యవర్గ సభ్యులు సిద్ధార్థ్, అబ్బాస్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588